## పోలింగ్ కేంద్రాలకు సాఫ్ట్ వేర్ ద్వారా కేటాయింపు పూర్తి

కేంద్ర సాధారణ పరిశీలకులు అవినాష్ చంపావత్



2లో...


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 19, నవంబర్ 2023 | 16 పేజీలు


## మైక్రో అబ్జర్వర్ల

# నియామకం

- జిల్లాలో 173 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు
- వృద్ధులు, వికలాంగులు ఇంటి నుండి ఓటువేసే అవకాశం
- జిల్లాకు 570 అదనపు బ్యాలెట్ యూనిట్లు

ప్రభాతవార్త సూర్యాపేట : ఈనెల 30న జరిగే ఎన్నికల పోలింగ్ పక్కడ్బందీగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం జిల్లాస్థాయిలో అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది. ఎన్నికల కోడ్ కూసినప్పటి నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన నాటి నుండి ఎన్నికల నిర్వహణలో అధికారులు తలమునకలైయ్యారు. ఒకవైపు ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకుంటూనే మరోవైపు చెక్‌పోస్టు వద్ద గట్టినిఘా ఉంచి ముమ్మరంగా తనిఖీలు కొనసాగిస్తున్నారు. ఇప్పటికే చాల చోట్ల ఏలాంటి ఆధారాలు చూపని నగదు, బంగారం, తదితర వస్తువులను స్వాధీనపర్చుకుని సీజ్ చేసి కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఎన్నికల పటిష్ట నిర్వహణకు అధికారులు మరిన్ని చర్యలు చేపట్టారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో 210మంది మైక్రోఅబ్జర్వర్లను నియమించారు. 173 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించారు.



వివరాలు 2 లో..

- బిజెపి అధికారంలోకి వస్తే మతపరమైన రిజర్వేషన్లు రద్దు చేస్తాం
- కెసిఆర్ ఒవైసితో కలిసి మత రాజకీయాలు చేస్తున్నారు
- ప్రభుత్వం సారా, మద్యం కుంభకోణంలో కూరుకపోయింది
- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



2 లో..

### ఓబిసిలకు సముచిత స్థానం కల్పించి

## బిసి కమీషన్‌కు జాతీయ హోదా కల్పించాం

ప్రభాతవార్త నల్గొండ: ఓబిసిలకు సముచిత స్థానం కల్పించి బిసి కమీషన్‌కు జాతీయ హోదా కల్పించామని కేంద్ర హోంశాఖ మంత్రి అమీత్‌షా అన్నారు. శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో మేకల అభినవ్ స్టేడియంలో బిజెపి సకలజనుల విజయ సంకల్ప సభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కుటుంబ పార్టీలు అన్నారు. కెసిఆర్ కొడుకును ముఖ్యమంత్రిని, సోనియాగాంధీ కొడుకును ప్రధానమంత్రి చేయాలని చూస్తున్నారన్నారు. ఇవి కుటుంబ పార్టీలు కావా అని సభలో ప్రశ్నించారు.

## వయోవృద్ధులు, దివ్యాంగులకు 21,22,23 తేదీలలో హోమ్ ఓటింగ్ సౌకర్యం



2

భువనగిరి, ప్రభాతవార్త : వయోవృద్ధులు, దివ్యాంగులకు ఈ నెల 21,22,23 తేదీలలో ఎన్నికల కమీషనర్ హోమ్ ఓటింగ్ సౌకర్యం కల్పించినట్లు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు తెలిపారు.

## వెలుగు సిసి వేధింపులపై చర్యలేవి

- విఓఏ గోడు ఏపిఎంకు పట్టదా
- సిసితో విఓఏలకు తప్పని వేధింపులు
- సిసిపై ఫిర్యాదు చేసిన స్పందించని ఏపీఎం
- ఫిర్యాదు చేసి పది రోజులు గడుస్తున్నా
- పిడి దృష్టికి వెళ్లకపోవడంపై పలు అవమానాలు



చింతపల్లి ప్రభాతవార్త : చింతపల్లి మండలంలోని వెలుగు కార్యాలయంలో మహిళా విఓఏలకు వేధింపులు తప్పడం లేదు. మండలంలోని మొత్తం 45 మంది విఓఏలకు గాను 37 మంది విఓఏలు విధులు నిర్వహిస్తున్నారు. ఇందులో 90 శాతం మహిళలలే కావడంతో సీసీలు ఆడిందే ఆట పాడిందే పాటగా మారిందనే చెప్పాలి. ఇప్పటికే చాలీచాలని జీతాలతో జీవితం వెళ్లదీస్తూన్న నసర్లపల్లి క్లస్టర్ పరిధి సిసి వేధింపులతో విఓఏలకు వేధింపులు మరోలా ఉన్నాయి. ఈ సారు ఎక్కడ డ్యూటీ చేసిన ఇదే పరిస్థితి ఉంటుందని గుసగుసలు వినిపిస్తున్నాయి.

2లో

# మైక్రో అబ్జర్వర్ల నియామకం

మొదటి పేజీ తరువాయి

మైక్రోఅబ్జర్వర్లు ఆయా కేంద్రాల్లో విధులు నిర్వహించాల్సి ఉంటుంది. మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమం కూడా జిల్లాస్థాయిలో నిర్వహించి సూచనలు, సలహాలు ఇచ్చారు. నవంబర్ 30 పోలింగ్ రోజు ఉదయం 5గంటల 30నిమిషాలకు మాక్ పోలింగ్ నిర్వహించాల్సి ఉంటుంది. ఈ పోలింగ్‌లో 50ఓట్లు వేశారా లేదా అనేది మైక్రో అబ్జర్వర్లు పరిశీలించాల్సి ఉంటుంది. పోలింగ్ ఏజెంట్లు హాజరును కూడా తెలుసుకోవాలి. ఓటరు ఐడికార్డులతో ఓటర్లు వచ్చి ఓట్లు వేస్తున్నారా అనే విషయం చూడాలి. పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాల్సి ఉంటుంది. మొదటి విడత శిక్షణ పూర్తిచేసి మైక్రో అబ్జర్వర్లకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. రెండోవిడత శిక్షణ కూడా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో నిర్వహించనున్నారు. అంతేకాకుండా జిల్లాకు ఎన్నికల పరిశీలకులను కూడా నియమించారు. కెటాయించిన పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు పనిచేయాల్సి ఉంటుంది. ఓటర్లకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలి. ఇదిలా ఉండగా ఎన్నికల సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే మొదటి విడతగా పిఓలు, ఏపిఓలు, ఒపిఓలకు శిక్షణ ఇచ్చి ఎన్నికల నిర్వహణకు సంబందించి సూచనలు, సలహాలు ఇచ్చారు. రెండోవిడత శిక్షణ కూడా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులకు పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకునేలా పివిసి సెంటర్లు ఏర్పాటు చేయనున్నారు. సాధారణ పరిశీలకులు ఎప్పటికప్పుడూ పోలింగ్ కేంద్రాలను స్ట్రాంగ్‌రూంలను పరిశీలిస్తున్నారు. సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, తుంగతుర్తి నియోజకవర్గాల కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూంలను వారు పరిశీలించారు. ఇదిలా ఉండగా వృద్దులు, దివ్యాంగులు ఇంటి నుండే ఓటును వినియోగించుకునేలా అవకాశం కల్పించారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయాలంటే ఇబ్బందిగా ఉండటంతో 12డి ఫారం ద్వారా ఇంటి నుండే ఓటు వేసుకునే అవకాశం ఈసారి ఎన్నికల కమీషన్ కల్పించింది. వృద్దులు, వికలాంగుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. అధికారులు దరఖాస్తులను పరిశీలిస్తున్నారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో ఇప్పటి వరకు పోస్టల్ బ్యాలెట్‌కు 1,008 మంది వృద్దులు, దివ్యాంగులు దరఖాస్తులు చేసుకున్నారు. 31,454మంది పోస్టల్ బ్యాలెట్‌కు అర్హులు కాగా కొందరూ మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. నాలుగు నియోజకవర్గాల్లో దరఖాస్తులు పోస్టల్ బ్యాలెట్‌కు తక్కువగానే వచ్చాయని చెప్పక తప్పదు. ఏలాంటి పొరపాట్లు జరగకుండా వృద్దులు, వికలాంగులు ఇంటి నుండి ఓట్లు వేసుకునేందుకు అవకాశం కల్పించేందుకు అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో జిల్లాకు 570 అదనపు బ్యాలెట్ యూనిట్‌లు కెటాయించారు. ఈవిఎం గోదాంలలో డి.యులను పరిశీలించారు. హైద్రాబాద్ ఈసిఎల్ నుండి కంటైనర్‌లో 57 ఐరన్‌బాక్స్‌లలో 570బ్యాలెట్ యూనిట్‌లు జిల్లాకు వచ్చాయి. గోదాంలో పార్టీ అభ్యర్థులు, ప్రతినిధుల సమక్షంలో అధికారులు వాటిని భద్రపర్చారు. త్వరలో ఎఫ్ఎల్‌సి చేయనున్నారు. ఏది ఏమైనప్పటికి ఎన్నికలను పకృడ్బందీగా నిర్వహించేందుకు జిల్లాకు పారామిలంటరీ బలగాలు కూడా విధులు నిర్వహిస్తున్నారు.

# ఓబిసిలకు సముచిత స్థానం కల్పించి బిసి కమీషన్‌కు జాతీయ హోదా కల్పించాం






మొదటి పేజీ తరువాయి

అధికారంలోకి వచ్చిన వెంటనే మతపరమైన రిజర్వేషన్‌లు అమలు చేస్తామన్నారు. అదేవిధంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా ఘనంగా నిర్వహిస్తామన్నారు. కెసిఆర్ ప్రభుత్వం సారా, మద్యం కుంభకోణంలో కూరుకపోయిందని విమర్శించారు. కెసిఆర్ ఓవైసితో కలిసి మత రాజకీయాలు చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ డబుల్ ఇంజన్ సర్కార్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మీ ఓటు తెలంగాణ భవిష్యత్తును నిర్ణయిస్తుందని అమీత్‌షా సభలో పేర్కొన్నారు. కెసిఆర్ సర్కార్ కారు గ్యారేజీకి పోవడం ఖాయమన్నారు. కెసిఆర్ నల్లగొండ ప్రజలను మోసం చేశారని, కేంద్ర ప్రభుత్వం స్మార్ట్‌సిటిలకు రూ.400కోట్లు కెటాయిస్తే దోచుకుందని చెప్పారు. దళితబంధు స్కీంలో లక్ష నుండి మూడు లక్షల వరకు తెలంగాణ ఎమ్మెల్యేలు 30శాతం దోచుకున్నారని విమర్శించారు. ప్రాజెక్టుల విషయంలో కెసిఆర్ అనేక వాగ్ధానాలు చేసి అమలు పర్చడంలో విఫలం చెందారని అన్నారు. శివన్నగూడెం ప్రాజెక్టు పూర్తి అయిందా అని ప్రశ్నించారు. శివన్నగూడెం, బి.వెల్లెంల ప్రాజెక్టులు పూర్తి చేయడంలో మాట నిలబెటు ్టకోలేక పోయిందన్నారు. కెసిఆర్ ప్రభుత్వానికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం, మిషన్ భగీరథ వేల కోట్లు అవినీతి జరిగిందని తెలిపారు. ఓబిసిలకు ఎంబిబిఎస్ సీట్లలో 27శాతం రిజర్వేషన్ కల్పించడంతో ఎంతో మంది బిసి బిడ్డలకు లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. ఈ సభలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి, బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగిడి మనోహర్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు డా.వర్షిత్‌రెడ్డి, నకిరేకల్, నాగార్జునసాగర్, హుజూర్‌నగర్, మిర్యాలగూడ, దేవరకొండ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థులు, రాష్ట్ర నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వెలుగు సిసి వేధింపులపై చర్యలేవి



మొదటి పేజీ తరువాయి

ఈ క్లస్టర్ సీసీ పనితీరు మాత్రం ఆఫీసు పరువు తీసేలా ఉంది. ఈ సారు మాట వినకుంటే విఓఏల జీవితాలతో గ్రేడింగ్ పేరుతో వాళ్ళ వేతనాలతో పాటు మానసిక వేధింపులకు గురిచేస్తున్నడని, ఈనెల 10వ తేదీన మండల అధికారి ఏపీఎం విజయలక్ష్మికి నసర్లపల్లి క్లస్టర్ విఓఏలు ఫిర్యాదు చేసారు. ఫిర్యాదు చేసి పది రోజులు గడుస్తున్నా సదరు ఏపిఎం సిసిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని విఓఏలు శనివారం వెలుగు ఆఫీస్ ఏపిఎంను ప్రశ్నించారు. ఇప్పటికే గ్రేడింగ్ పేరుతో మూడు నెలల వేతనాలు రాకుండా చేసి మహిళా విఓఏలను మానసికంగా వేధించిన నసర్లపల్లి క్లస్టర్ సీసీ వెంకటరమణను వెంటనే సస్పెండ్ చేయాలని విఓఏలు కోరుతున్నారు. సదరు సిసికి ఏపిఎం వొత్తాసు పలుకుతూ సీసీపై చర్యలు తీసుకొని జిల్లా అధికారుల దృష్టికి తీసుకుపోకుండా కాలయాపన చేస్తున్నారని విఓఏలు ఆగ్రహం వ్యక్తం చేస్తారు. జిల్లా అధికారులు స్పందించి మహిళ విఓఏలకు న్యాయం చేసి సదరు సిసిపై చర్యలు తీసుకోకపోతే ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. ఇట్టి విషయంపై చింతపల్లి వెలుగు ఏపిఎంను వివరణ అడగగా ఇట్టి విషయంపై నేను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని చెప్పడం కోసమేరుపు...



# వయోవృద్ధులు, దివ్యాంగులకు 21,22,23 తేదీలలో హోమ్ ఓటింగ్ సౌకర్యం

మొదటి పేజీ తరువాయి

శనివారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్స్, పోలీసు అధికారులకు హోమ్ ఓటింగ్ ఏర్పాట్లపై నిర్వహించబడిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని, అందుకోసం 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు, 40 శాతం అంగవైకల్యం కలిగిన దివ్యాంగులకు భారత ఎన్నికల సంఘం 12డీ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యంతో ఇంటి వద్ద నుండే హోమ్ ఓటింగ్ సౌకర్యం కల్పించడం జరిగిందని, ఈ నెల 21,22,23 తేదీలలో వారితో హోమ్ ఓటింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భువనగిరి నియోజకవర్గం నుండి 316 మంది, ఆలేరు నియోజకవర్గం నుండి 309 మంది 12డీ ద్వారా హోమ్ ఓటింగ్ చేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం నియోజకవర్గాన్ని 4 టీముల చొప్పున ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక టీంలో ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్, మైకో అబ్జర్వర్, పోలీసు ఆఫీసర్ ఉంటారని, ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్ సమయమని తెలిపారు. రిటర్నింగ్ అధికారులు హోమ్ ఓటింగ్ షెడ్యూల్డ్ వివరాలు పోటీ చేసే అభ్యర్థులకు తెలియపరుస్తారని, అలాగే ఓటరుకు బూత్ లెవెల్ అధికారుల ద్వారా మీరు వెళ్ళే సమయం ముందుగానే తెలియపరచాలని సూచించారు. ఓటింగ్ గోప్యతను కాపాడేలా హోమ్ ఓటింగ్ ప్రక్రియ నిర్వహించాలని, ఓటరుఏ ఇంటి అడ్రస్సు ఇచ్చారో ఆ ఇంటికి మాత్రమే హోమ్ ఓటింగ్ కోసం వెళ్ళాలని సూచించారు. మీరు వెళ్ళినప్పుడు ఒక వేళ ఓటరు ఇంటిలో లేకపోతే మీరు 23వ తేదీన తిరిగి రెండవ సారి వస్తామని, అదే చివరి అవకాశమని తెలియజేయాలని, రెండవ సారి వెళ్ళినప్పుడు కూడా ఓటరు లేకపోతే అతను ఓటు వేసే అవకాశం కోల్పోతాడని వివరించారు. హోమ్ ఓటింగ్‌లో కంపార్టుమెంట్ ఏర్పాటు చేసి ఓటింగ్ గోప్యతను పాటించాలని సూచించారు.

## పోలింగ్ కేంద్రాలకు సాఫ్ట్ వేర్ ద్వారా కేటాయింపు పూర్తి

### కేంద్ర సాధారణ పరిశీలకులు అవినాష్ చంపావత్



**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ :** నల్లగొండ నియోజక వర్గానికి సంబందించి పారదర్శకంగా కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు అవి నాశ్ ఛంపావత్,జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అర్.వి కర్ణన్‌లు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో శనివారం రెండవ దశ ఈ.వి.ఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేసి సాఫ్ట్ వేర్ ద్వారా నియోజకవర్గాల పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ యూనిట్‌లు,కంట్రోల్ యూనిట్‌లు,వి.వి. ప్యాట్ లు నల్గొండ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి రవి కేటాయింపు చేశారు. మొదటి విడత ర్యాండ మైజేషన్‌లో నల్గొండ నియోజక వర్గానికి జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ ద్వారా 284 పోలింగ్ కేంద్రాలకు 25 శాతం రిజర్వ్‌తో 355 బ్యాలెట్ యూనిట్‌లు,355 కంట్రోల్ యూనిట్‌లు,40 శాతం రిజర్వ్‌తో397 వి.వి.ప్యాట్‌లు కేటాయించడం జరిగింది. నామినేషన్ ఉపసంహరణ తర్వాత 31మంది అభ్యర్థులు బరిలో నిలవడంతో ఒక బ్యాలెట్ యూనిట్‌కు అదనంగా బ్యాలెట్ యూనిట్‌లు అవసరం కావడంతో శుక్రవారం సాయంత్రం ర్యాండమైజేషన్ నిర్వహించి అదనపు బ్యాలెట్ యూనిట్‌లు 355 బ్యాలెట్ యూనిట్‌లు కేటాయింపు చేశారు. శనివారం నిర్వహించిన ర్యాండమైజేషన్ నిర్వహించి 710 బ్యాలెట్ యూనిట్ లు,355 కంట్రోల్ యూనిట్‌లు,397 వి.వి.ప్యాట్‌లు సాఫ్ట్ వెర్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయింపు చేశారు.పోస్టల్ బ్యాలెట్‌లు, ఈ.వి.యం.బ్యాలెట్ పేపర్‌లు అభ్యర్థులు స్వయంగా పరిశీలించి చెక్ చేసుకోవాలన్నారు.అభ్యర్థులు కేంద్ర వ్యయ పరిశీలకులు ఈనెల 19,23,29 తేదీలలో నిర్వహించే నిర్వహించే సమావేశంకు హాజరు కావాలని,ఎన్నికల వ్యయ ఖర్చులు పరిశీలన నిర్వహిస్తారని తెలిపారు.రిటర్నింగ్ అధికారి రవి మాట్లాడుతూ నియోజకవర్గంలో 80ఓటర్‌లు,208 మంది, పి.డబ్ల్యు.డి ఓటర్‌లు 282 మంది మొత్తం 490మంది ఓటర్‌లు హోం ఓటింగ్ కోసం దరఖాస్తులు ఆమోదించిట్లు,నవంబర్ 20,నవంబర్ 21తేదీలలో వీరికి పోస్టల్ బ్యాలెట్ ల ద్వారా ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు హోమ్ ఓటింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఆయా తేదీ లలో ఎన్నికలలో పోటీ చేయుచున్న అభ్యర్థులు వారి ఏజెంట్‌లు హోం ఓటింగ్ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.నవంబర్ 20,21 తేదీలలో వినియోగించుకొనని వారికి నవంబర్ 27న నిర్వహించనున్నట్లు తెలిపారు. హోం ఓటింగ్‌కు రూట్ వారీగా టీమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# ఏబివిప ఆధ్వర్యంలో స్త్రీ శక్తి దివస్ వేడుకలు

***దేవరకొండ,18నవంబర్,ప్రభాతవార్త:***



ఏబివిపి దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో ఝాన్సీ లక్ష్మిబాయి జయంతిని పురస్కరించుకుని దేవరకొండలోని పలు కళాశాలలో శనివారం సెమినార్ నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లగొండ జిల్లా సంఘటన మంత్రి సామల అఖిల్‌రెడ్డి పాల్గొని వీరనారి ఝాన్సీ లక్ష్మిబాయి చిత్రపటానికి పూలమాల వేసి సెమినార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఝాన్సీ లక్ష్మిబాయి వీరత్వాన్ని ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకోవాలని , మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని అన్నారు.ఈ దేశం మాతృ దేశం అని,వీరోచిత పోరాటం చేసి తెల్లదొరలను వణికించిన వీరవనిత ఝాన్సీ లక్ష్మిబాయి అని కొనియాడారు. భారతీయ సంప్రదాయాలను మనమందరం కాపాడాలని , ఆమెను ఆదర్శంగా తీసుకుని ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా సంగటితం కావాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యలమల హేమ చంద్ర, నగర కార్యదర్శి లింగాల రాకేష్, జాయింట్ సెక్రటరీ, అంకురి శ్రీకాంత్, యలమల హేమ సుందర్, వైస్ ప్రెసిడెంట్ అంకురి శ్రావ్య, కటికల్ల ఈశ్వర్, నగర గర్ల్స్ ఇన్చార్జ్ కావ్య, కె. అంకిత, ఈ.కావేరి, సిహెచ్ అంకిత, ఎస్.అక్షిత, బి. పవిత్ర,జి. శవాని,తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎన్నికల పరిశీలకులు

***బీబీనగర్, నవంబర్ 18 ప్రభాతవార్త***



మండలంలోని గూడూరు, జైనపల్లి, కొండమడుగు, మహదేవపూర్, పడమటి సోమారం, వెంకిర్యాల గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను శనివారం జిల్లా ఎన్నికల పరిశీలకులు రాకేష్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు.

# ఆర్థిక సహాయం అందజేత

***నడిగూడెం, నవంబర్ 18 ప్రభాతవార్త:***



మండలంలోని చెన్నకేశవాపురం గ్రామానికి చెందిన పి.మానస గుండె సంబంధిత వ్యాధి తో బాధపడుతూ చికిత్స పొందుతుండగా వైద్యఖర్చుల నిమిత్తం దాత ముందుకు వచ్చి శనివారం ఆర్థిక సహాయం అందజేశారు. రామచంద్రాపురం సింగిల్ విండో చైర్మన్ గోసుల రాజేష్ రూ.5వేల ఆర్థిక సహాయాన్ని బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, నాగరాజు, విజయ్‌బాబు, కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

# స్వరక్ష డే కార్యక్రమం

***హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 18:***



అనుముల ప్రాజెక్టు పరిధి లోని హాలియా కెజీబీవీ పాఠశాలలో శనివారం స్వరక్ష డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సీడీపీవో గంధం పద్మావతి మాట్లాడుతూ అడపిల్లలుత మను తాము రక్షించుకునేలా మనకున్నటువంటి సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ చిల్డ్రన్స్ హెల్ప లైన్ 1098, మహిళా హెల్ప్‌లైన్ 181, పోలీస్ హెల్ప్ లైన్ 100ను సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. యోగ ధ్యానం, సాదన చెయ్యాలని, చదువుకోవాలని, అరోగ్యంగా ఉంటేనే తాము అనుకున్న శిఖరాలకు ఎదగాలని తెలియజేశారు. విద్యారంగానికి ఎక్కువగా అసక్తి చూపుతూ ముందుకు ఎదగాలని, పౌష్టికాహారం,కూరలు ఐరన్ సంబంధింత పదార్థాలను తినాలని, అదర్శ మహిళల యొక్క ఉన్నతిని అదర్శంగా తీసుకొని సమాజంలోఒ ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థినులకు తెలిపారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో స్పెషల్ అఫీసర్ హైమావతి, సూపర్‌వైజర్ రమాదేవి, అధ్యాపక సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు భవన నిర్మాణానికి శంఖుస్థాపన

***బీబీనగర్, నవంబర్ 18 ప్రభాతవార్త***

మండంలంలోని కొండమడుగు గ్రామంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మీసాల నరసింహ ఆద్వర్యంలో మున్నూరు కాపు సంఘం భవన నిర్మాణానికి శనివారం శంఖుస్థాపన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంకూరి సత్తయ్య, జల్లి అంజయ్య, పద్మ, రాజయ్య, తోట సత్తయ్య, పోడిశెట్టి గోపాల్, యూత్ సభ్యులు పద్మ, చరణ్ రాజ్, జల్లి అభిలాష్, సాయిరాం, తోట హరిక్రిష్ణ, పద్మ, సాయి తదితరులున్నారు.




**Format C-1**

*(For candidate to publish in Newspapers, TV)*

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011(Public
Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **NALAMADA UTTAM KUMAR REDDY,**

**H. N0. 3-199, Nayanagar, Kodad town & Mandal, Suryapet District.**

Name of political party:…**INDIAN NATIONAL CONGRESS.**
Name of Election: **General Election for TELANGANA LEGISLATIVE ASSEMBLY** 2023.
*Name of Constituency **89-Huzurnagar**

I, **NALAMADA UTTAM KUMAR REDDY** (name of candidate),a candidate for the above mentioned election ,declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | Not aware | C. C No.8710/2023 Saifabad P S 19-01-2021 | Pending trial | Ss. 143, 147, 341, 290 R/w 149 IPC. Accused of forming unlawful assembly along with 15 other congress leaders and followers with common intention, rioting, causing obstruction, nuisance and taking rally without permission. |
| 2. | Not aware | C. C No.647/2022 Huzurnagar P S 19-10-2019 | For appearance of accused Pending Trial | Ss. 341, 188 R/w 34 I P C Accused of blocking the road on 19-10-2019 by taking big road show thereby obstructing the independent candidates' campaigning. |
| 3 | Not aware | C. C No.648/2022 Huzuranagar. 20-10-2019 | Pending trial | S.188 IPC & 126 RP Act Accused of conducting press meet at his residence in Huzurnagar on 20-10-2019 as TPCC president & M.P thereby violated MCC rules. |
| 4. | Not aware | C. C No.659/2022 Palakeedu P S 18-10-2019 | For appearance of accused Pending Trial | Ss.188, 341 R/w 149 IPC Accused of conducting road show along with Revanth Reddy and others on 18-10-2019 at Janpahad Village thereby causing obstruction to free flow of public traffic for nearly 51 minutes violating the election model code of conduct |
| 5 | Not aware | C. C No.654/ 2022 Mattampally P S 18-10-2019 | For appearance of accused Pending Trial | Ss. 341, 188 R/w 34 IPC. Accused of organizing road show on 18-10-2019 at 21-00 hrs. along with Revanth Reddy at Mattampally Village as part of the campaigning for INC candidate Smt. Padmavathi Reddy by blocking the road thereby violated the election code rules. |
| 6 | Not aware | C. C No.662/2022 Garidepally P S 18-10-2019 | For appearance of accused Pending Trial | Ss. 188, 341 IPC, Accused of conducting meeting on 18-10-2019 at 18-00 hrs. in Garidepally Village causing public inconvenience and violated election code. |
| 7 | Not aware | C. C No.663/22 Garidepally P S 19-10-2019 | For appearance of accused Pending Trial | S.188 IPC. Accused of conducting meeting at Ponugodu Village on 19-10-2019 at 11-00 hrs.along with Revanth Reddy causing public inconvenience and violated the election code. |
| 8 | Not aware | C. C No.670/2022 Nereducherla P S 06-10-2019 | For appearance of accused Pending Trial | S. 188 IPC & S. 30 of Police Act. Accused of conducting election campaign 11.06-10-2019 at 21-30 hrs for Smt. N. Padmavathi, INC candidate inside the Church at Dirisinicherla with party badges. |
| 9 | Not aware | C. C No.668/2022. Nereducherla P S 18-10-2019 | For appearance of accused Pending Trial | S. 188 IPC & S. 30 of Police Act. Accused of organizing road show on 18-10-2019 at 16-30 hrs. at Nereducherla with huge convoy along with Revanth Reddy thereby causing inconvenience to the general public public transportation. |
| 10 | Not aware | C. C No.1890/2021 Chinthalapalem P S 24-11-2018 | Pending Trial | Ss. 88 IPC & 30 of Police Act. Accused of conducting road show and canvassing beyond the cut off time of 22.00 hrs, at Mattapalli thereby violated the Election code. |
| 11 | Not aware | C. C No.310/2019 Chinthalapalem P S 02-12-2018 | Pending trial | Ss. 188 IPC & 30 of Police Act. Accused of allowing the party workers and public to firecrackers while taking rally at 21-30 for canvassing at Dondapadu village thereby violating Election Code. |

(B) Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of office(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| Nil | Nil | Nil | Nil |

S/d NALAMADA UTTAM KUMAR REDDY, 89-Huzurnagar



**Format C-1**

*(for candidate to publish in Newspapers, TV)*

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011(Public
Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **NALAMADA PADMAVATHI REDDY,**

**H. N0. 3-199, Nayanagar, Kodad town & Mandal, Suryapet District.**

Name of political party:…**INDIAN NATIONAL CONGRESS.**
Name of Election: **General Election for TELANGANA LEGISLATIVE ASSEMBLY** 2023.
*Name of Constituency **90-KODAD**:

I, **NALAMADA PADMAVATHI REDDY** (name of candidate),a candidate for the above mentioned election ,declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | Not aware | C.C. no. 646/2022 Huzurnagar P S 15-10-2019 | For appearance of accused pending trial | Ss. 341, 188 r/w 34 I P C & Section 30 of Police Act. Accused of conducting road show without obtaining permission thereby violated election rules and caused traffic jam |
| 2. | Not aware | C.C. No. 653/2022 Mattampally P S 09-10-2019 | For appearance of accused Pending Trial | Ss. 341, 188 R/w 34 I P C Accused of joining some public into the party in a religious place violating election code. |
| 3 | Not aware | C.C. No. 670/2022 Nereducherla P S 06-10-2019 | Pending trial | S. 188 I P C & 30 of Police Act. Accused of conducting election campaign in religious place church at Dirisinicherla violating election rules. |

(B) Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of office(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| Nil | Nil | Nil | Nil |

# ప్రజాస్వామ్యం మనుగడకు ఓటు కీలకం

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:**

ప్రజాస్వామ్య మనుగడకు ఓటు కీలకమని సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు తెలిపారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం కోదాడ త్రివేణి ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో ఏర్పాటు చేసిన ఓటర్ చైతన్య అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం పౌరులకు కల్పించిన ఓటు హక్కును వినియోగించుకుని మంచి నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు. ఓటు విషయంలో ప్రలోభాలకు గురికాకుండా సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఓటు వేయలని సూచించారు. ఒక వేళ అభ్యర్థులు ఎవరు ఇష్టం లేని పక్షంలో నోటాకు ఓటు వేయాలని కోరారు. ప్రజాస్వామ్య మనుగడ, సమర్థమైన పాలనా, సంక్షేమం కోసం మంచి పాలకుడిని ఎన్నుకునే స్వేచ్ఛ ఓటు హక్కు ద్వారా రాజ్యాంగం కల్పించిందన్నారు. ఎన్నికల నియామవలిని ఎవరైనా అతిక్రమిస్తే సంబంధిత ఆధారాలతో సి-విజిల్ యాప్‌లో ఫిర్యాదు చెయ్యవచ్చని చెప్పారు.



విద్యర్థులంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో పాటు కుటుంబ సభ్యులు, తోటి వారిని కూడా ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రోత్సహించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కోదాడ తహసిల్దార్ సాయి గౌడ్, సిఐ టీ.రాము, త్రివేణి కళాశాల ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస్, సమాచార హక్కు పరిరక్షణ సమితి కోదాడ కోఆర్డినేటర్ పూర్ణచందర్‌రావు, సైదిరెడ్డి, సభ్యులు కట్ట శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది కేపీ చారి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు అడిగే హక్కు దొరసానమ్మకు లేదు





**మునగాల, ప్రభాతవార్త :**

ఓటు అడిగే హక్కు కాంగ్రెస్ పార్టీ దొరసానమ్మ అయిన ఉత్తం పద్మావతికు లేదని కోదాడ బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని మాధవరం, ఈదులవాయితండా, నేలమర్రి, వెంకటాపురం గ్రామాల్లో శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికార దాహంతో ఎన్నికల సమయంలో వచ్చి ప్రజలకు మొహం చూపని కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతికి నియోజకవర్గ ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. వాస్తవాలను పరిశీలించి అభివృద్ధిని పరిగణలోకి తీసుకుని తమను ఆశీర్వదించాలని అన్నారు. కష్టకాలంలో ఆదుకోకుండా బెంగుళూరు వెళ్ళే నాయకులను ఆశీర్వదిస్తే జరిగే పరిణామం ప్రజలకు తెలిసిందేనని అన్నారు. పార్టీ లబ్ధి పొంది తిరిగి కండువాలు మార్చే నాయకులను నమ్మవద్దన్నారు. గత ప్రభుత్వాలు చేయనటువంటి అభివృద్ధి కేసిఆర్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేపట్టడం జరిగిందని అన్నారు. తెలంగాణలో పార్టీలకు అతీతంగా ప్రతి గ్రామంలో ప్రజలకు కోట్లాది రూపాయలు సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందిస్తున్నారన్నారు. రైతులకు 24 గంటల కరెంటు ఇస్తూ ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా గోదావరి జలాలను అందించిన ఘనత కేసిఆర్‌కే దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నేడు రైతు బంధు వద్దని, 24 గంటలు వద్దని, 3 గంటలే ఇస్తామని చేసే ప్రకటనను ప్రజలు గమనించాలన్నారు. న్యాయమైన పాలన కావాలా, అవినీతి పాలన కావాలా అని ప్రజలు వాస్తవాలను గ్రహించాలని అన్నారు. ఈ నెల 30న నిర్వహించే ఎన్నికల్లో తమను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పీ.రమేష్, నియోజకవర్గ నాయకులు సుంకరి అజయ్‌కుమార్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి, మాదారం సర్పంచ్ నంద్యాల విజయలక్ష్మి, ఈదులవాగు తండా సర్పంచ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కాజ్‌వే నిర్మాణం చేపట్టాలి

**నడిగూడెం, నవంబర్ 18 ప్రభాతవార్త:**



నడిగూడెం చౌదరి చెరువు అలుగుపై కాజ్‌వే నిర్మాణం చేపట్టాలని పలువురు కోరుతున్నారు. ఏండ్ల తరబడి కాజ్‌వే నిర్మించకపోవడంతో వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. చెరువు నిండినప్పుడు అలుగు పోస్తుంది. ఈ అలుగు గుండా మునగాల మండలం కలకోవ తదితర గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. అలుగు పోసినప్పుడు వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. మరో రహదారి గుండా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. అంతేకాకుండా రైతులు పొలాలు, తోటలకు ఈ అలుగు గుండానే వస్తుంటారు. చెరువు అలుగు పోసినప్పుడు రాకపోకలకు ఇబ్బంది తప్పడం లేదు. కాజ్‌వే నిర్మించాలని పలుసార్లు విన న్నవించినప్పటికి ప్రయోజనం లేకుండా పోయింది. నిధుల మంజూరుకు గ్రామస్తులు విన్నపాలు కూడా అందజేశారు. ఇప్పటికైనా ఇబ్బందులను గుర్తించి నిధులు మంజూరు చేసి కాజ్‌వే నిరా ్మణం చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.


## దెబ్బతిన గూనతో రాకపోకలకు ఇక్కట్లు

**నడిగూడెం, నవంబర్ 18 ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన నడిగూడెం యాదవబజార్‌లో అంతర్గత రహదారిపై నిర్మించిన గూన పెద్ద రంధ్రంపడి దెబ్బతినడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. తాత్కలికంగా మరమ్మత్తులు చేసినప్పటికి ప్రమాదకరంగానే ఉంది. నిత్యం సదరు రహదారి గుండా ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ట్రాక్టర్లు ప్రయాణిస్తూ ఉంటాయి. తెలియని వారు గుంటలో పడి కిందపడిన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. మురుగునీరు ప్రవహించేందుకు రోడ్డుకు అడ్డంగా గూనను ఏర్పాటు చేశారు. రద్దీ కారణంగా గూన దెబ్బతినడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. పలు సందర్భాల్లో ట్రాక్టర్లు వేరే రహదారి గుండా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రజల ఇబ్బందులను గుర్తించి కొత్త గూన ఏరా ్పటు చేసి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.



## కోదాడ వార్త



## అందుబాటులో ఉన్న వారిని ఆశీర్వదించండి

-రవీందర్‌రావు

**మునగాల, ప్రభాతవార్త :**

ప్రజలకు అందుబాటులో ఉన్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌ను ఆశీర్వదించాలని బీఆర్ఎస్ కోదాడ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు, ఎమ్మెల్సీ టి.రవీందర్‌రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని కలకోవ, మునగాల, నారాయణగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ .. పిలిస్తే పలికి అందుబాటులో ఉండే బొల్లం మల్లయ్య యాదవ్‌ను గెలిపించాల్సిన బాధ్యత నియోజకవర్గ ప్రతి ఓటరుపై ఉందన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే విద్యా, వైద్యం, సాగునీరు, త్రాగునీరు, విద్యుత్ రంగాలలో గణనీయంగా అభివృద్ధి జరిగిందన్నారు. గత 9 ఏండ్లుగా జరిగిన అభివృద్ధి మునుపెన్నడూ జరగలేదని ప్రజలకు తెలిపారు. కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తెలంగాణలోని ప్రతి ఇంటికి చేరాయన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి జరిగిందంటే ఒక్క బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ప్రజలు బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధిని గుర్తు చేసుకుని తిరిగి కేసిఆర్ గెలుపుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పే మాటలు, కల్లిబొల్లి మాటలు నమ్మవద్దన్నారు. కాంగ్రెస్ పాలనలో అనుభవించిన కష్టాలు, బాధలు ప్రజలకు తెలియనివి కాదన్నారు. ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తే తెలంగాణ వెనుకబాటుకు గురయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ఆలోచించి అభ్యర్థులను ఆశీర్వదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ ఇంచార్జ్ శశిధర్‌రెడ్డి, సీనియర్ నాయకులు సుంకర అజయ్‌కుమార్, రమేష్, మధు, వేణు, కందిబండ సత్యనారాయణ, టీ.సీతారాములు, ఉండుం కృష్ణ, ఎల్.పీ.రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ విద్యార్థులు జూనియర్లకు మార్గదర్శకంగా నిలవాలి

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:**



సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు మార్గదర్శకంగా నిలవాలని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అన్నారు. శనివారం కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ 4వ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఏర్పాటు చేసిన స్వాగత వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కళాశాల నుండి అనేకమంది సీనియర్లు ఉన్నత లక్ష్యాలకు ఎదిగారన్నారు. జూనియర్‌లు సీనియర్‌ల నుండి సందేహాలు నివృత్తి చేసుకోవాలన్నారు. జూనియర్‌లకు సీనియర్‌లు మనో ధైర్యాన్ని కల్పించాలన్నారు. కళాశాల యాజమాన్యం విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పిస్తుంది అన్నారు. కళాశాల అకాడమిక్ అడ్వైజర్ పొదగంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కళాశాలలో అన్ని ప్రమాణాలు ఉన్నాయని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ పి.గాంధీ మాట్లాడుతూ.. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు పేరు తేవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో హెచ్ఓడిలు ఎన్.రమేష్ స్రవంతి, నరేష్ రెడ్డి, జనార్దన్, ఎజాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సామాజిక సేవలపై అవగాహన

## -మణుగూరు డిగ్రీ కళాశాల

## ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్



మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 18 : విద్యార్థులకు సామాజిక సేవలపై అవగాహన కల్పించాలని ప్రతి శనివారం డిగ్రీ కళాశాల విద్యార్థులను వాలంటీర్లుగా కళాశాలలకు పంపించి సామాజిక సేవా కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాస్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తొలిమెట్టు కార్యక్రమంలో పలు అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. డిగ్రీ కళాశాల విద్యార్థులను తొలి మెట్టు కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలలకు పంపి సేవా అంశాలపై పూర్తి అవగాహన కల్పిచడం జరుగుతుందన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జూపూడి అనిల్‌కుమార్, అద్యాపకులు డాక్టర్ మహ్మద్ అబ్దుల్ ఖరీమ్, డాక్టర్ అనురాధ, డాక్టర్ రమేష్‌బాబు, డాక్టర్ భాస్కర్‌రావు, సాంబమూర్తి, నాగిరెడ్డి, జబ్బార్, సతీష్, స్రవంతి, పాల్గొన్నారు.

## విద్యార్థులకు అస్వస్థత

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 18 :



మండలంలోని అరుంధతీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన 12 మంది విద్యార్థులు శనివారం మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత అస్వస్థతకు గురయ్యారు. భోజనం చేసిన అనంతరం విద్యార్థులకు వాంతులు కావడంతో ఉపాధ్యాయులు వెంటనే వారిని స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఫుడ్ ఫాయిజన్‌తోపాటు అపరిశుభ్రమైన త్రాగు నీరు కారణంగా వాంతులు అయినట్లు చికిత్స తర్వాత వారి ఆరోగ్యం పరిస్థితి నిలకడగా ఉండటంతో విద్యార్థులను ఆసుపత్రి నుండి ఇంటికి పంపించినట్లు తెలిపారు.

## సర్వసభ్య సమావేశం వాయిదా

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 18 : మణుగూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని శనివారం వాయిదా పడింది. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కారం విజయ్‌కుమారి అధ్యక్షతన నిర్వహించాల్సిన సమావేశం ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున శాసన సభ ఎన్నికల దృష్ట్యా అధ్యక్షుల అనుమతితో సమావేశం వాయిదా వేసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.చంద్రమౌళి తెలిపారు.

## ఓటరు స్లిప్పులు పంపిణీ

కరకగూడెం,ప్రభాతవార్త:



కరకగూడెం మండల కేంద్రంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి శాంసుందర్ రెడ్డి ఆద్వర్యంలో శనివారం ఓటరు స్లిప్పులు పంపిణీ చేశారు..ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ..జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 21 వ తేదీలోపు పంచాయితీలోని ప్రతి ఓటరుకు స్లిప్పులు అందజేనున్నట్లు తెలిపారు ఎవరికైనా ఓటరు స్లిప్పు అందక పోయిన పేరులో తప్పులు ఉన్నా తమను సంప్రదించాల సూచించారు..ఆయన వెంట పంచాయితీ సిబ్బంది ఉన్నారు.

## పోలీసుల ఫ్లాగ్ మార్చ్

కరకగూడెం,ప్రభాతవార్త:



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కరకగూడెం పోలీసులు శనివారం సాయంత్రం కరకగూడెం సెంటర్ నుండి భట్టుపల్లి స్కూల్ వరకు సాయుధ పోలీసులతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు..ఈ సందర్భంగా ఏడూళ్ల బయ్యారం సిఐ శివప్రసాద్ మాట్లాడుతూ..ఎన్నికలు ప్రశాతంగా జరిగేందుకు రాజకీయపక్షాలు,ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఎన్నికల రూల్స్ ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించాలని సూచించారు..శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు..ఈ ఫ్లాగ్ మార్చ్ కరకగూడెం ఎస్ఐ రాజారాం ఆద్యర్యంలో కేంద్ర,రాష్ట్ర బలిదాల సహాయంతో నిర్వహించారు.

## పదిలో నూరుశాతం ఉత్తీర్ణతకు కృషిచేస్తాం

అశ్వాపురం,నవంబర్18,ప్రభాతవార్త.



పాఠశాలలో చదువుతున్న అంగ్ల తెలుగు మీడియం పదవతరగతి విద్యార్దులు నూరుశాతం ఉత్తీర్ణతకు కృషి చేస్తామని ప్రధానోపాధ్యాయుడు కొండవీటి గోపీకృష్ణ అన్నారు.శనివారం మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన విద్యార్దుల తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవతరగతిలో రెండు మీడియాలలో కలిపి 44మంది విద్యార్దులు విద్యనభ్యసిస్తున్నారని అందరి ఉత్తీర్ణతకు కృషి చేస్తున్నామని అన్నారు.విద్యార్దులను ప్రతిరోజు పాఠశాలకు పంపించాలని,సెల్‌ఫోన్లకు టీవీలకు విద్యార్దులను దూరంగా వుంచాలని,పిల్లలను తల్లిదండ్రులు కూడా ఇంటివద్ద చదివించాలని కోరారు.పాఠశాలలో ఉదయం సాయంత్రం నిర్వహించే ప్రత్యేక తరగతులకు విద్యార్దులంతా హాజరు కావాలని తెలిపారు.విద్యార్దుల ప్రతిభా పాటవాలపై ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పదవతరగతి బోధించే ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తెలిపారు.ఈ సమావేశంలో మల్లెలమడుగు పంచాయతీ వార్డుసభ్యురాలు దేవరపు యాకమణి,ఎస్ఎంసీ సభ్యురాలు సోలిపురం గీత కో ఆప్షన్‌సభ్యులు కమటం వెంకన్న పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గౌతమీనగర్‌లో ఓటరు స్లిప్‌లు పంపిణీ

అశ్వాపురం,నవంబర్18,ప్రభాతవార్త.

ఈ నెల 30న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శనివారం మండలకేంద్రంలోని గౌతమీనగర్‌లో తహశీల్దార్ స్వర్ణలత ఓటరు స్లిప్‌లను పంపిణీచేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 24గ్రామపంచాయతీలలో పోలింగ్ బూత్ లెవల్ ఆఫీసర్లు పోలింగ్ స్లిప్‌లను పంపిణీ చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేశ్వరరావు పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ చక్రధరాచారి పాల్గొన్నారు.



## ఓటరు స్లిప్‌లు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 18 :



ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా శనివారం పినపాక నియోజకవర్గంలోని మణుగూరు పట్టణం, మున్సిపాలిటీలో ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్, ఓటర్ గైడ్‌ల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌వోలు, తదితరులు పాల్గొన్నారు.

## దోమల మందు పిచికారి

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 18 :



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం మండలంలో మారుమూల గిరిజన గ్రామం బుగ్గలో ఫోకల్ స్ప్రే స్పెషల్ రౌండ్ దోమల నివారణ కోసం దోమల మందు పిచికారి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దోమల నివారణకై సబ్ యూనిట్ ఆఫీసర్ లింగ్యానాయక్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, ఉమేష్, కౌసల్య, రవి, మీనా తదితరులు పాల్గొన్నారు.

# వరదల్లో కూలిపోయిన కొండాయి బ్రిడ్జిని పునర్నిర్మిస్తాం

**ఇండ్లు కోల్పోయిన వారికి ఇండ్లు నిర్మిస్తాం**

**పోడు రైతులకు పట్టాలు కేసిఆర్ పుణ్యమే**

**బిఆర్ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి**

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు**

**ఏటూరునాగారం రూరల్, నవంబర్ 18, ప్రభాతవార్త :**

వరదల కారణంగా కూలిపోయిన కొండాయి బ్రిడ్జిని పునర్నిర్మిస్తామని బిఆర్ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. ఏటూరునాగారం మండలంలోని కొండాయి, మల్యాల, కొత్తూరు, చిన్నబోయిన పల్లి, ఏటూరునాగారం తదితర గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరదల్లో ఇల్లు కొట్టుకుపోయి నిరాశ్రయులైన బాధితులకు మాడల్ కాలనీ నిర్మించి ఇస్తానని తెలిపారు. ప్రస్తుత ఎమ్మెల్యే సీతక్క ప్రచార ఆర్భాటాలే తప్ప వరదల్లో నష్టపోయిన వారికి చేసిందేమి లేదన్నారు. వరద సహాయ కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ యంత్రాంగం చాలా మంది ప్రాణాలను కపాడిందని తెలిపారు. 20 ఏళ్ల రాజకీయ జీవితంలో సీతక్క ఈ ప్రాంత ప్రజల కోసం సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేసే ప్రయత్నం చేయలేదని, సిగ్నలింగ్ వ్యవస్థ సరిగా లేని కారణంగా అధికారులకు సమాచారం లేక వరదల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోయారని వివరించారు. ఏటూరునాగారం, తాడ్వాయి మండలాల్లో మా నాన్న బడే నాగేశ్వర్ రావు పోడు చేయించాడని, తండ్రి సమానులైన కేసిఆర్ పట్టాలిచ్చాడని, పోడు రైతులకు రైతు బందు వచ్చేలా చర్యలు తీసుకుంటారని ఆమె తెలిపారు. బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ రావు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం పోరాటం చేసి ఆసువులు బాసిన బడే నాగేశ్వర్ రావు కూతరే మన బడే నాగజ్యోతని, ప్రజా సేవకోసమే పోటీలో



ఉన్నారని అన్నారు. గిరిజనులకు సౌకర్యం కల్పించేందుకే ఏటూరునాగారం డివిజన్ ఏర్పాటు, ఫైర్ స్టేషన్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. సిఎం కేసిఆర్ ప్రత్యేక చొరవతో ఏజెన్సీ గిరిజన గ్రామాలకు బీటీ రోడ్డు సౌకర్యం కల్పించడం, గ్రామాలను అభివృద్ధి చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కూనూరి మహేష్, కాకుల మర్రి ప్రదీప్ రావు, పొదెం కృష్ణ ప్రసాద్, వలీయాబీ, మేడారం సమ్మక్క సారక్కల పూజారి కాక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నాగజ్యోతి గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**బిజెపి, కాంగ్రేస్ నాయకుల మాటలు నమ్మవద్దు**

**ములుగు ఎన్నికల ఇంచార్జీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి**

**50 మంది కాంగ్రేస్ నుండి బిఆర్ఎస్ లోకి చేరికలు**



ములుగు, నవంబర్ 18, ప్రభాతవార్త : బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపుకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా కృషి చేయాలని ములుగు బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జీ, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామంలోని ఎంఆర్ గార్డెన్లో వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి అధ్యక్షతన శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన నాగజ్యోతికి కష్టసుఖాలు తెలుసని, ప్రజల మనిషిగా సేవ చేసేందుకు వస్తున్న ఆమెను గెలిపించుకోవాలని అన్నారు. బిజెపి, కాంగ్రేస్ వంటి పగటి వేశగాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. కేసిఆర్ పథకాలను, మేనిఫెస్టోను ఇంటింటా ప్రచారం చేయాలని, కారు గుర్తుకు ఓటు వేయ ్మని చెప్పాలని ేప ంొ్ర న్నారు. ప్రతి కార్యకర్త ప్రజల వద్దకు వెళ్లి చైతన్యం చేయాలని, నాగజ్యోతిని కనీసం 30 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించుకోవాలని తెలిపారు. వెంకటాపూర్ మండలంలోని రామప్ప దేవాలయాన్ని యునెస్కో గుర్తింపు వచ్చేలా కేసిఆర్ కృషి చేశారని, యువతీ యువకులకు ఉపాధి కల్పనకు పాటుపడుతున్నారని అన్నారు. సిఎం కేసిఆర్ మూడవసారి గెలిచి హ్యాట్రిక్ సాధించడం ఖాయమని, ఈ నెల 24వ తేదీన ములుగు జిల్లా కేంద్రంలో జరిగే కేసిఆర్ ప్రజాశీర్వాద సభకు పదివేల మందికి తగ్గకుండా హాజరుకావాలని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల ఇంచార్జీ సాంబారి సమ్మారావు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా వెంకటాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎమ్డి. రహీమోద్దీన్తో పాటు 24 మంది, లక్ష్మీదేవిపేటలో కాంగ్రేస్ పార్టీ నుండి 50 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

# ప్రమాద భరితంగా జాతీయ రహదారులు

**-ఏన్హెచ్ అధికారుల నిర్లక్ష్యం**

**-గుంటలు పూడ్చిన ఏటూరునాగారం పోలీసులు**

**ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త:**

ఏటూరునాగారం 163 జాతీయ రహదారి ఎక్కడ చూసినా గుంతల మయమై పూర్తిగా చెడిపోయింది. రోడ్డు చిన్నబోయినపల్లి నుండి వాజేడు వరకు చూసినట్లయితే భూమికి సుమారు పది ఫీట్ల ఎత్తు వరకు మట్టి పోసి రోడ్డు నిర్మించడం జరిగింది. ఈ సంవత్సరం అధిక వర్షాలు కురిసి రోడ్ల పక్కన మట్టి కొట్టుకుపోయి సొరంగాలుగా మారాయి. ఏటూర్నాగారం వైజంక్షన్ నుండి వెళ్తుండగా జంపన్న వాగుపై నిర్మించిన మూడవ బ్రిడ్జిపైకి చూడటానికి బీటీ రోడ్డు బాగానే కనిపిస్తుంది. లోపల మాత్రం సొరంగం పడి కనిపించడం లేదని, పక్కన కోతకు గురై బీటి రోడ్డుకు లోపలికి కూడా సొరంగం పడి ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని రోడ్డుకు ఇరువైపులా ఎక్కడ చూసినా కోతకు గురై కనిపిస్తున్నాయని, అదేవిధంగా సైడ్ రోడ్డు ఎత్తుగా ఉన్నందుకకు వాహనాలు పడిపోకుండా వేసిన చానల్స్ ఆ చానల్స్ చాటి మార్జిన్ వరకు రేగి చెట్లు పిచ్చి మొక్కలు రోడ్డుపైకి వచ్చి రోడ్డేమో ఇసుక లారీలు హెవీ లోడ్తో రావడంతో రోడ్డంతా గాడీలు పడి ఒకవైపు ముళ్ళ చెట్లు మరొకవైపు రోడ్డుపై పడిన గాడీల వల్ల ద్విచక్ర వాహన దారులు క్రిందపడి గాయాల పాలవుతూ ప్రాణాపాయ స్థితిలోకి వెళ్ళిపోతున్న కనీసం తాత్కాలిక మరమ్మత్తులైన చేపట్టడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రకంగా రోడ్డు తయ్యారవ్వడానికి ఏ శాఖకు అందవలసిన ముడుపులు వారికి అందడంతో హెవీ లోడుతో వచ్చిన లారీల వల్ల రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిన ప్రాణాలు పోతున్న ఎన్హెచ్ అధికారులు నిమ్మకు నిరెతి _నట్లు వ్యవహరించడం సరికాదని అధికారులపై ప్రజా సంఘుల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిన్న బోయినపల్లి వద్ద గత రెండు రోజుల క్రితం ఇసుక లోడ్తో వస్తున్న లారీ బృహస్పతి పల్లె ప్రకృతి వనం వద్ద గుంతలో





ఎగిరిపడి ఒకసారిగా స్టీరింగ్ ఊడిపోవడంతో లారీ అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టి ప్రమాదం జరిగిది. ఇట్టి ప్రమాదంలో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. అధికారులు పట్టించుకోవడం లేదు అధికారుల తీరుపై ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**-గుంతలు పూడిచిన పోలీసులు**

ఏటూరునాగారం మండల కేంద్రంలోని చిన్నబోయినపల్లి బృహస్పతి పల్లె ప్రకృతి వనం వద్ద ప్రమాదకరంగా మారిన జాతీయ రహదారిపై స్థానిక సిఐ మండల రాజు, ఎస్ఐ కృష్ణ ప్రసాద్ గంతులు పూడిపించి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. పోలిసులు చేస్తున్న మంచి పనులు చూసి ఆయా గ్రామాల ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు.

# హైవే పనులు.. అవస్థల పాలు..!

**-కందకాల మయంగా మారిన రోడ్డు వెడల్పు పనులు**

**-నిలిచిన రోడ్డు పనులపై అధికారుల పట్టింపేది ..?**

**-ఇలాంటి పనులను చేతబట్టిన కాంట్రాక్టర్కు మరికొన్ని రోడ్లు**

**-అధ్వానంగా మారిన హైవే రోడ్డు పనుల వైనం**

**-కోట్లు గుమ్మరించినా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఇబ్బందుల పాలు**

**మేడారం, ప్రభాతవార్త :**





హైవే రోడ్డు పనులు ఇష్టారాజ్యంగా చేసి వదిలేశారు. దీంతో ప్రయాణికులు రోడ్డు దాటాలంటేనే అవస్థల పాలు కావాల్సి వస్తుంది. పనులు చేపట్టిన కాంట్రాక్టర్ ఇష్టం వచ్చిన చందంగా పనులు చేసి రెండు నెలల కిందట నిలిపివేశారనే ఆరోపణలు వస్తున్నాయి. అధికార పార్టీకి చెందిన వ్యక్తి కావడంతో అధికారులు కూడా ఏమి అనడం లేదు. అదే ప్రతిపక్షానికి చెందిన వ్యక్తులు అయితే ఎన్ని ఇబ్బందులు వస్తాయో అని పలు గ్రామాల ప్రజాప్రతినిధులు అంటున్నారు. కిలో మీటర్ పొడువు గల రోడ్డు వెడల్పు పనులను ఇంత నిర్లక్ష్యం చేస్తే రెండు నెలల సమయంలో పూర్తి కావాల్సిన రోడ్డు వెడల్పు పనులను ఆరు నెలల కాలంగా చేస్తుండెను. పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. రోడ్డు పనుల కోసం తీసిన కందకాలను పూడ్చకుండా వదలేశారు. నిత్యావసర సరుకుల కోసం వస్తున్న ప్రయాణికులు షాపుల వద్దకు వెళ్ళాలంటే కందకాలు దాటపోయి కింద పడుతున్నారు. ప్రమాదకరంగా ఉన్నాయంటున్నారు. రోడ్డు పనులు నిలిచిపోతే సంబంధిత అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదనే పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. మండల పరిధిలోని 18 గ్రామపంచాయతీల్లో గల పలు గ్రామాల ప్రజలు పాఠశాలకు వెళ్ళే విద్యార్థులు బ్యాంకులకు వచ్చే రైతులు, వైద్యం కోసం వచ్చే రోగులు, నిత్యం ప్రయాణికులతో రోడ్డు రద్దీగా ఉంటుంది. ఈ క్రమంలో తాడ్వాయిలోని రోడ్డు వెడల్పు పనులు అసంపూర్తిగా చేసి వదిలి వేయడం కందకాలు తవ్వడం ఈ పనులన్ని ప్రయాణికులకు ఇబ్బంది కరంగా మారింది. కోట్లాది రూపాయలను గుమ్మరించినప్పటికి లక్ష్యం నెరవేరకుండా కాంట్రాక్టర్లు అధికారులు కుమ్మక్కై ప్రభుత్వాన్ని పక్కదోవ పట్టిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

# కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగంలో రవికి డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 18 ప్రభాతవార్త :**



కేయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగ పరిశోధకుడు రవి ధర్మరపు కు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లా ెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ రవి ధర్మరపు "ఎచ్ఆర్ ప్రాక్టీసెస్ ఇన్ ఎస్.సి.సి.ఎల్-ఎ స్టడీ ఆఫ్ సెలెక్టెడ్ డిస్ట్రిక్ట్స్" అనే అంశంపై విభాగ ఆచార్యులు ఆచార్య పి.అమరవేణి పర్యవేక్షణలో పూర్తిచేశారు. నరసింహుల పేట మండలంకు చెందిన డాక్టర్ రవి ధర్మరపు ప్రస్తుతం హన్మకొండ ప్రభుత్వ ఒకేషనల్ కళాశాలలో ఒప్పంద అధ్యాపకుడుగా పనిచేస్తున్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ రవి ధర్మరపు ను అభినందించారు.

# రాహుల్‌గాంధీ రోడ్‌షో విఫలం



నర్సంపేట, నవంబర్ 18, ప్రభాతవార్త

శుక్రవారం నర్సంపేటలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నిర్వహించిన రోడ్‌షో విఫలమైందని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక జాతీయ నాయకుడు రోడ్డు షోకు వస్తే పట్టుమని పదివేల మంది కూడా రాలేదని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ క్షీణించిందనడానికి ఇదే నిదర్శనమన్నారు. రాహుల్‌గాంధీ మెనిఫెస్టో మాత్రమే చదివి వెళ్లాడు తప్పా కనీసం అభ్యర్థి పేరు కూడా ఉచ్చరించలేదన్నారు. నర్సంపేటలో నేను చేసిన పనుల్లో మిగిలిన పనుల గురించి ఎందుకు ప్రశ్నించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి జెండా తప్పా ఎజెండా లేదన్నారు. ఒక్క అవకాశం ఇవ్వమని అడుగుతున్నారు కాని ఎందుకో చెప్పడం లేదన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ నర్సంపేట బహిరంగ వచ్చిన సందర్భంగా మీకు ఏం కావాలి అని అడిగి ఆ పనులన్నిటికి మంజూరి ఇచ్చాడని, విజన్ ఉన్న నాయకుడు కేసిఆర్ అని, నిత్యం ప్రజల మధ్య ఉండి కష్టసుఖాలు పంచుకునే నేను కావాలా లేదా టూరిస్టులాగా వచ్చి పోయే నాయకులు కావాలా తమరే తేల్చుకోవాలన్నారు. నియోజకవర్గ ప్రజలు మరోసారి ఆలోచన చేసి తనకు అవకాశం కల్పిస్తే మిగిలిన పనులన్ని పూర్తి చేసి పట్టణాభిశృద్ధికి సంపూర్ణ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, పాల్గొన్నారు.

# పదవిని కాపాడుకునేందుకు ఎంపిటిసిల పరుగో పరుగు

చెన్నారావుపేట, నవంబర్ 18, ప్రభాతవార్త



రెండు పర్యాయాలు మండల సభకు గైర్హాజరైన ఎంపిటిసిలు మరోసారి ఇలానే జరిగితే పదవి పోతుందేమని ఎంపిటిసిలు మండల సభకు పరుగు పరుగును తరళివచ్చిన సంఘటన చెన్నారావుపేటలో నెలకొంది. చెన్నారావుపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి బాదావతన విజేందర్ అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేశారు. ఇందుకు అధికారులు ముందస్తుగా సభ్యులతో పాటు వివిధ శాఖల అధికారులకు సర్పంచ్‌లకు సమాచారం అందించారు. ఉదయం 11.30 గంటలకు సమావేశం కావాల్సి ఉంటుంది.

**గతంలో రెండు పర్యాయాలు వాయిదా...**

కాగా మండల సర్వసభ్యసమావేశం గతంలో రెండు పర్యాయాలు ఫోరం లేక వాయిదా పడింది. ఎంపిపితో పాటు కొద్ది మంది సభ్యులు, అధికారులు మాత్రమే హాజరయ్యారు. ఇందుకు కావాల్సి న ఫోరం పూర్తి స్థాయిలో లేకపోవడంతో అధికారులు గత్యంతరం లేక వాయిదా వేశారు.

**మూడోసారి అలా వచ్చి ఇలా వెళ్లారు....**

కాగా ఉదయం 11.30గంటలకు ఎంపిపి బాదావత్ విజేందర్‌తో పాటు ఎంపిడివో భారతిలు సమావేశ మందిరంలో కూర్చున్నారు. వివిధ శాఖ అధికారులు సైతం హాజరయ్యారు. కాగా పంచాయతి రాజ్ చట్టంలోని నిబంధనల ప్రకారం ప్రాదేశిక సభ్యుడు వరుసగా మూడు సార్లు గైర్హాజరైతే వారు అనర్హులుగా పరిగణించబడుతారు. దీన్ని దృష్టిలో ఉంచుకున్న 11మంది ప్రదేశిక సభ్యులు పరుగో పరుగున తరళివచ్చి మండల సభకు హాజరయ్యారు. దీంతో మండల సభ నిర్వహించినట్లు అధికారులు తమ రికార్డులో నమోదు చేసుకున్నారు. కాగా ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఎలాంటి తీర్మాణాలు లేకుండా పోయాయి. దీంతో వచ్చిన ఎంపిటిసిలు సంతకాలు పెట్టి వెళిపోవడంతో సభ ముగిసినట్లు అధికారుల ప్రకటించారు. కనీసం తీర్మాణాలు లేకున్నా సమస్యలపై చర్చించకుండానే వెళ్లిపోయారు. జడ్పిటిసి పత్తినాయక్‌తో పాటు సర్పంచుల్లో మాత్రం కేవలం ఒకే ఒక లింగాపురం గ్రామ సర్పంచ్ తప్పెట రమేష్ మాత్రమే హాజరయ్యారు. తప్పెట రమేష్ మాత్రమే హాజరయ్యారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్ది

ఖానాపురం, నవంబర్ 18, ప్రభాతవార్త

ఖానాపురం మండలానికి చెందిన గొల్లపూడి లక్ష్మి-కృష్ణ కుమారుడు శివవీరప్రసాద్-జ్యోతిల వివాహ వేడుకలకు హాజరైన బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి వదూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మాజీ ఏఎంసీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, మండల అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్య, సొసైటి వైస్ చైర్మణ్ వేణుకృష్ణ, యూత్ అధ్యక్షుడు వడ్డె వెంకటేష్,



బొబ్బిడి పూర్ణ పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## మూడో రోజు కొనసాగుతున్న మహా అన్నదానం



నర్సంపేట, నవంబర్ 18, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణం యందు శ్రీ శ్రీ ధర్య శాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో 23వ మండల పూజ మహోత్సవంలో మొట్టమొదటి పుష్పాభిషేకం దివ్య పడిపూజ దాతలుగా తక్కల్లపల్లి లక్ష్మి చలపతిరావు, శ్రీలత యుగంధర్, భవాని శ్రీనివాస్ రావు, నీకు సాగర్ పావని, సౌజన్ ప్రణీత, కోమండ్ల రామాదేవి భూపాల్ రావు అభిరామ్ సహస్ర, బాదం విజయ్ వనిత హిందూ అనిల్ శివమణి శ్రీవల్లి అశ్రిత్ నిశాంత్‌లు పాల్గొనగా మహా అన్నదానంలో చకిలం కృష్ణమూర్తి శారద, చకిలం శ్రీకాంత్ సుప్రజా, బాదం విజయ్ వనిత అషు, నిష్షు, రాజేందర్ ప్రేమ, భూపతి శేఖర్ విజయలక్ష్మిల కూతురు సౌమ్య వెంకట రంగారావు దంపతుల వివాహం జరుగుతున్న రోజు, అఖిల్‌లు పాల్గొని ఆలయం నుండి నూతన వస్త్రాలను స్వీకరించి స్వామి వారికి అభిషేకంలో నైవేద్యాలు సమర్పిస్తూ మాలదర స్వాములకు భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం ఈశ్వరయ్య, మాదారపు చంద్రశేఖరం గుప్తా, భూపతి లక్ష్మినారాయణ, ఆకుల ప్రభాకర్, భరత్, శ్రీధర్, రాము, తదితర ఆలయ సిబ్బందితో పాటు మాలదార స్వాములు భక్తులు 800 మంది పైగా పాల్గొన్నారు.

## మానవ బాల్య అక్రమ రవాణా బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

నెక్కొండ, నవంబర్ 18, ప్రభాతవార్త

మండలం కేంద్రంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి ఎఫ్‌ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం మానవ,బాలల అక్రమ రావాణా,బాల్య వివాహాల నిర్మూలన గురించి కరపత్రాల ద్వారా ప్రచార అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎఫ్‌ఎంఎం సంస్థ ఫీల్డ్ కో ఆర్డినేటర్ బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ అక్రమ రవాణా, బాల్య వివాహాల నిర్మూలన కొరకు సమాజంలోని ప్రజలందరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. అపరిచిత వ్యక్తుల ప్రవర్తన పట్ల అనుమానం కలిగినా ఎక్కడ,ఎవ్వరైనా చిన్నారులకు బాల్య వివాహ ప్రయత్నాలు చేసినట్లు తెలిసినా వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 మరియు పోలీస్ 100 టోల్ ఫ్రీ నంబర్స్‌కి సమాచారం అందించి ఆ సమస్యల పరిష్కారం కొరకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పురుషులు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## ఓట్ ఫర్ డేవలప్మెంట్ అంటూ ప్రచారం నిర్వహించిన 10వ వార్డు కౌన్సిలర్

నర్సంపేట, నవంబర్ 18, ప్ర4భాతవార్త



ఓట్ ఫర్ డేవలప్మెంట్ అంటూ ప్రచారాన్ని 10వ వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ నిర్వహించారు. శనివారం నర్సంపేట శాసనసభ బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి గెలుపె లక్ష్యంగా 10వ వార్డు పెద్ది గులాబీ దళంతో కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్, నర్సంపేట నియోజకవర్గంలో అభివృద్దిని చూసి ఓటు వేయాలని వార్డులోని ప్రతి ఇంటికి బిఆర్‌ఎస్ పార్టీ చేసిన పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని చెప్పారు. పెద్ది సుదర్శన్ రెడ్డి గెలుపుతో మన నియోజకవర్గంతో పాటు మన యొక్క వార్డులోని ప్రతి గడపకు కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రతి పథకం అందింది. కావున ప్రతి ఒక్కరూ దానిని గమనించి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రతి ఇంటికి తిరుగుతూ చెప్పారు. ఈ కార్యక్రమంళక్ష బిఆర్‌ఎస్ ముఖ్య నాయకులు ఎదురబోయిన రామస్వామి, మామిడాల భిక్షపతి, పస్తం ఎల్లస్వామి, పస్తం కృష్ణ, శెర్ల శ్రీనివాస్, దోనాల రవి, వల్లాల జనార్ధన్, నాగిశెట్టి ప్రవీణ్, గ్యార శ్రీకాంత్, పస్తం హనుమంతు, రాము, నాడం సాంబయ్య, అవుల శ్రీకాంత్, మద్దెల రాజు, శీలం శ్రీను, చల్ల నారాయణ, మానగాని సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట జిల్లా ఆస్పత్రికి నెఫ్రాలాలిస్ట్ వైద్యుని నియమించాలి

నర్సంపేట, నవంబర్ 18, ప్రభాతవార్త



నర్సంపేట జిల్లా ఆసుపత్రికి నెఫ్రాలాలిస్ట్ వైద్యుని నియమించాలని ఏబిఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా డిప్యూటీ వైద్య అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబిఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ నర్సంపేట జిల్లా ఆసుపత్రి కావడం వలన డివిజన్లోని వివిధ మండలాలకు చెందిన ప్రజలు వారికి తలెత్తే అనారోగ్య సమస్యలతో నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రికి సంప్రది స్తున్న తరుణంలో హాస్పిటల్లో సకాలంలో మందులు రాకపోవడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతూ ప్రైవేట్ హాస్పిటల్ ఆశ్రయించగలిగే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. నల్లబెల్లి, దుగ్గొండి, చెన్నారావుపేట, ఖానాపురం మరియు నెక్కొండ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు డయాలసిస్ సమస్యతో తీవ్ర ఇబ్బంది పడుతూ డయాలసిస్ డాక్టర్ కోసం వరంగల్ మరియు హన్మకొండ వెళ్లే పరిస్థితి నెలకొందని అన్నారు. కాబట్టి సంబ ంధిత అధికారులు తక్షణమే స్పందించి నర్సంపేట జిల్లా ఆసపత్రికి నెఫ్రాల లిస్ట్ వైద్యుడుని నియమించి అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సకాలంలో పంపిణీ చేయాల్సిందిగా అధికారులను కోరారు.

## బియ్యపు గింజపై వరల్డ్ కప్

చెన్నారావుపేట, నవంబర్ 18, ప్రభాతవార్త



బియ్యపు గింజపై ఓ కళాకారుడు క్రికెట్ వరల్డ్ కప్‌ను రూపొందించి ఆదర్శంగా నిలిచిన సంఘటన మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామంలో నెలకొంది. గ్రామానికి చెందిన వరల్డ్ బుక్‌ఆఫ్ రికార్డు గ్రహిత కొదరుపాక జగదీశ్వర్ అనే వ్యక్తి ఇలానే పలు సామాజిక అంశాలను చిత్రీకరిస్తుంటాడు. ఇందులో భాగంగానే ప్రస్తుతం దేశ వ్యాప్తంగా వరల్డ్ కప్ ఉత్సాహం కొనసాగుతుంది. ఇందుకు జగదీశ్వర్ బియ్యపు గింజపై వరల్డ్ కప్‌ను రూపొందించారు. చూసిన పలువురు అతనియొక్క ప్రతిభను గుర్తించి అభినందిస్తున్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలను నిర్వహించుకోవాలి : విపుల్ కుమార్

బీబీనగర్, నవంబర్ 18 (ప్రభాతవార్త



మండలంలోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను శనివారం భువనగిరి, ఆలేరు నియోజకవర్గం పోలీస్ పరిశీలకులు విపుల్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా పలుచోట్ల ప్రజలతో మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ సత్యనారాయణ, ఎస్ఐ యుగేందర్ తదితరులున్నారు.

## మున్నూరు కాపు భవన నిర్మాణానికి శంఖుస్థాపన

బీబీనగర్, నవంబర్ 18 (ప్రభాతవార్త



మండలంలోని కొండమడుగు గ్రామంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మీసాల నరసింహా ఆధ్వర్యంలో మున్నూరు కాపు సంఘం భవన నిర్మాణానికి శనివారం శంఖుస్థాపన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంకూరి సత్తయ్య, జల్లి అంజయ్య, పద్మ, రాజయ్య, తోట సత్తయ్య, పోడిశెట్టి గోపాల్, యూత్ సభ్యులు పద్మ, చరణ్ రాజ్, జల్లి అభిలాష్, సాయిరాం, తోట హరిక్రిష్ణ, పద్మ, సాయి తదితరులున్నారు.

## నాటుసారాయి పట్టివేత

డిండి, నవంబర్ 18, ప్రభాతవార్త

అక్రమంగా నాటుసారాయిని తయారీ చేస్తున్న ఓ వ్యక్తిని పట్టుకొని అతనిపై కేసు నమోదు చేసినట్టు డిండి ఎస్ఐ దేరంగుల సైదులు తెలిపారు. ఈమేరకు ఎస్ఐ అందించిన వివరాల ప్రకారం శనివారం సాయంత్రం ఆరుగంటల ప్రాంతంలో ఎన్నికల విధులలో ఉన్న ఫ్లయింగ్ స్క్వాడ్‌టీమ్‌లు బురాన్‌తండాలో విధులు నిర్వహిస్తున్న క్రమంలో జేర్పుల క్రిష్ణ అనే వ్యక్తి ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా నాటుసారాయి తయారు చేస్తుండగా అతనిపై దాడి చేసి ఐదు లీటర్ల సారాయిని స్వాధీనం చేసుకొని అతన్ని డిండి పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ దేరంగుల సైదులు వివరించారు.

## గడ్డం అమృతమ్మ మృతి బాధాకరం

-కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి

చింతపల్లి ప్రభాతవార్త:



చింతపల్లి మండలం వర్కాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి మాతృమూర్తి గడ్డం అమృతమ్మ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్, చింతపల్లి జడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం వర్కాల గ్రామంలో ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ఎన్నికల కౌంటింగ్‌కు సిద్ధంగా ఉండాలి





### జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి.కర్ణన్

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

శాసన సభ సాధారణ ఎన్నికల కౌంటింగ్‌కు సంసిద్ధంగా ఉండాలని కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్ లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్లో కౌంటింగ్ సూపర్ వైజర్లు,కౌంటింగ్ అసిస్టెంట్‌లకు ఎన్నికల కౌంటింగ్‌పై ఉదయం, మధ్యాహ్నం రెండు విడతల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆరు శాసనసభ నియోజకవర్గాలైన నల్లగొండ, మిర్యాలగూడ, నాగార్జునసాగర్, నకిరేకల్, మునుగోడు, దేవరకొండ నియోజక వర్గాలకు డిసెంబర్ 3న మిర్యాల గూడ రోడ్డు తిప్పర్తి మండలం అని శెట్టి దుప్పలపల్లి పరిధిలోని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదాములలో ఎన్నికల కౌంటింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకుఎన్నికల కౌంటింగ్ మాన్యువల్ పై పూర్తి అవగాహనను ఏర్పరచుకొని పకడ్బందీగా పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా, నిస్పక్ష పాతం గాఎన్నికల కౌంటింగ్ విధులు నిర్వహించాలన్నారు. కౌంటింగ్ కేంద్రంకు కౌంటింగ్ సిబ్బంది ఉదయం 6 గంటలకు రిపోర్ట్ చేయాలన్నారు. కౌంటింగ్ డిసెంబర్ 3న ఉదయం 8 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. మొదటపోస్టల్ బ్యాలట్ ఓట్లను లెక్కించాలని, పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు ప్రారంభించిన 30 నిమిషాలకు ఈవీఎంల లెక్కింపు చేపట్టాలన్నారు. ఈవీఎంల లెక్కింపు అనంతరం రిటర్నింగ్ అధికారి డ్రా ద్వారా ఎంపిక చేసిన ఐదు పోలింగ్ కేంద్రాల వీవీప్యాట్ స్లిప్పులను లెక్కించాలన్నారు. ఈవీఎం లను లెక్కించే సమయంలో ఏదేని కంట్రోల్ యూనిట్‌లో రిజల్ట్ రానట్లయితే సంబంధిత పోలింగ్ కేంద్రానికి సంబంధించిన వీవీప్యాట్ స్లిప్పులను లెక్కించాలన్నారు. పోలింగ్ కేంద్రం వారీ కౌంటింగ్ రిజల్ట్ ను ఫారం 17సి పార్ట్-2 నందు నమోదు చేయాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌లను ఏ విధంగా లెక్కించాలి, ఈవీఎం మెషిన్లలోని కంట్రోల్ యూనిట్ ద్వారా కౌంటింగ్ ప్రక్రియపై విధివిధానాలను వివరించారు. ఎన్నికల కౌంటింగ్‌లలో తుది నిర్ణయం ఆర్వోల దేనన్నారు. శిక్షణలో భాగంగా ఎన్నికల కౌంటింగ్ ఈవీఎం మిషన్ల ద్వారా ఏ విధంగా లెక్కించాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడంతో పాటు వివిధ ప్రొఫార్మాలపై, అనెక్స్చర్లపై, ఫామ్ 17 సి లోని అంశాలపై సమగ్ర వివరాలను వివరించి సిబ్బంది సందేహాలను నివృత్తి చేశారు. ఈశిక్షణ తరగతులలో ఎన్నికల శిక్షణా నోడల్ అధికారులు రాజ్‌కుమార్, వెంకయ్య, మాస్టర్ ట్రైనర్ తరాల పరమేష్ పాల్గొన్నారు.

# తుంగతుర్తి ఎమ్మెల్యేగా గాదరి హ్యాట్రిక్ విజయం ఖాయం

### డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు

తుంగతుర్తి, నవంబర్ 18 ప్రభాతవార్త:

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ హ్యాట్రిక్ విజయం ఖాయమని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. శనివారం మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనం తరం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి బిఆర్ఎస్ మెనిఫెస్టోను ఓటర్లకు వివరిస్తూ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయన్నారు. మండలంతో పాటు మన గ్రామం మరింత అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌కు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. మరోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలను అందుతాయని వివరించి



బిఆర్ఎస్ మెనిఫెస్టో కరపత్రాలను ఓటర్లకు అందించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మామిడి వెంకన్న, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు మల్లేపాక రాములు, ఉపసర్పంచ్ పరమేష్, గుడిపాటి వీరయ్యతో పాటు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో జోరుగా చేరికలు

**నాగార్జునసాగర్, నవంబర్ 18, ప్రభాతవార్త:**నందికొండ మున్సిపాలిటీలోని 9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన 20 కుటుంబాలు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైవీర్‌రెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన నందికొండ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మసీదురాము, బిఆర్ఎస్ నాయకులు బత్తుల గోవిందు, దాసరి హనుమంతు పున్న వెంకటేశ్వర్లు గడ్డ మీద రవి, పి.ఆనంద్‌పాల్, మసీదు మధు, కొరదాల రామాంజనేయులు, తమ్మిశెట్టి నరసింహారావులు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీని కోరుకుంటున్నారని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పగడాల నాగరాజు, రాంబాబు, ఊర శ్రీను, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.



## ఎంకెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్‌డే

దేవరకొండ,18నవంబర్,ప్రభాతవార్త:



స్థానిక యంకెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల దేవరకొండలో శనివారం ఫ్రెషర్స్‌డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు ఉపాధి అవకాశాలకోసం కృషి చేస్తూ ఉన్నత విలువలను పెంపొందించుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులు ఆట పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రామరాజు, డా. ఎస్. శారదాదేవి, డా.కె.వృద్ధి, జి.లింగారెడ్డి, జి.కోటయ్య, డా. యం. ప్రభాకర్, డా. ఎం మకట్‌లాల్, డా. కె.రేణుక, ఎస్‌కె ఆరిఫా, ఏ.శ్రీను,శిగ శీమ,సురేష్, నర్మదా, గీత, సాయి కృష్ణ, శ్రీరాములు, కల్పన, లింగయ్య, నిరంజన్ ,వెంకన్న, జగతి,సాయి,తదితర అధ్యాపక ,అధ్యాపకేతర బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# గరీబ్ బతుకులకు భరోసా ఇచ్చిన కెసిఆర్

## భాస్కర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలి
## తోపుచర్ల బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

మాడ్గులపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త: రాష్ట్రంలోని సబ్బండ వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం వినూత్న పథకాలను అమలు చేసి గరీబ్ బతుకులకు భరోసా ఇచ్చిన నవాబ్ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వమే తెలంగాణకు శిరోధార్యమని మాడ్గులపల్లి మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల ాధ్యక్షుడు షేక్ మౌలాలి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ ఖాసీం, షేక్ ఇమామ్ అలీ అన్నారు. శనివారం మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలో మి ర్యాలగూడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు గెలుపుకోసం మైనార్టీలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి ఎన్నికల మ్యానిఫెస్టోతో పాటు బిఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు హయాంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. బిఆర్ఎస్ పార్టీ మూడవ సారిఅధికార ంలోకి వచ్చిన తర ువాత ప్రస్తుతం ఇస్తున్న ఆసరా పెన్షన్ దశలవారీగా రూ.50016కు, రైతుబంధు పంట పె ట్టు బడి ఆర్థిక సహాయం రూ.16వేలు, ఆరోగ్యశ్రీ పథకం గరిష్ట పరిమితి రూ.15లక్షలకు,



దివ్యాంగుల పెన్షన్ దశల వారీగా రూ.60016కు పెంచడం జరగుతుందన్నారు. ముస్లీం మైనార్టీల సంక్షేమం అభివృద్ధి కోసం గడిచిన తొమ్మిది సంవత్సరాలలో రూ.12వేలు కెటాయించి ఖర్చు చేసిన కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దశల వారీగా తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన 204మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలను డిగ్రీ కళాశాలలుగా తీర్చిదిద్దు తుందన్నారు. అంతేకాకుండా ఇంటి జాగాలేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు, అర్హులైన మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం కింద నెలకు రూ.3వేలు జీవనభృతి, కెసిఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా పథకం కింద తెల్లరేషన్ కార్డు ఉన్న 93లక్షల కుటుంబాల్లోని ప్రతి ఒక్కరికి రైతుభీమా తరహాలోనే ఎల్ఐసి తరహాలోనే రూ.5లక్షల జీవితబీమా, అన్నపూర్ణ పథకం కింద రేషన్ షాపుల్లో సన్నబి య్యం, మహిళలకు రూ.400కే గ్యాస్ సిలిండర్ అంది స్తుం దన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనని సబ్బండ వర్గాలందరికి గులాబీ రంగు జెండా అండగా ఉంటుందని అందరూ ఈనెల 30న జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి మిరా ్యలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుకు ముఖ్యమంత్రిగా కెసిఆర్‌కు మూడవసారి ఆశీర్వదించి హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్ సుబాహాని, షేక్ జాని, షేక్ సలీం, షేక్ జరీనాబేగం, ఖాసీంబీ, ఖాదర్‌బీ, జాన్‌బీ, ఉస్సేన్‌బీ, అబ్జల్‌బీ పాల్గొన్నారు.

# రాజకీయాలతో రైతులను ఇబ్బంది పెట్టొద్దు: బిఅర్ఎస్

మిర్యాలగూడ క్రైం, నవంబర్ 18 ప్రభాతవార్త కాంగ్రెస్, భారతీయ జనతాపార్టీలు రాజకీయ దురుద్దేశ్యంతో మిర్యాలగూడ పట్టణంలోని పలు రైస్‌మిల్లులపై ఐటి దాడులు చేయించడం సరైంది కాదని బిఅర్ఎస్ సీనియర్ నాయకులు అన్నభీమోజు నాగార్జునాచారి, జిల్లా పరిషత్ కో-అప్షన్ సభ్యులు మోసిన్‌అలీ, ఎఎంసి చైర్మన్ భైరం బుచ్చయ్యలు అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడుతూ అరుగాలం శ్రమించి పండించుకున్న వరి పంటను అమ్ముకునేందుకు మిల్లుల వద్ద పడిగాపులు కాస్తున్న రైతులకు అదాయపన్నుశాఖ అధికారుల దాడుల వారికి అశనిపాతంగా తయారైనట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో సిద్ధాంతపరమైన రాజకీయ విబేధాలతో పోరాటం చేయాలే తప్ప రాజకీయాల్లోకి రైతులను లాగడం సరైంది కాదన్నారు. కొందరు కావాలనే ప్రతిపక్ష పార్టీలతో కుమ్మక్కైన ఐటి అధికారులు గత రెండు రోజులుగా మద్దతు ధర అందిస్తున్న రైతులను అన్యాయం చేసేందుకు ఐటి దాడుల పేరుతో మిల్లర్లను ఇబ్బందుపెడుతున్నారన్నారు. ఈ సమావేశంలో



ఎంపిపి బాలాజీనాయక్, ఎఎంసి మాజీ చైర్మన్ చిట్టిబాబునాయక్, ఎఎంసి వైస్‌చైర్మన్ వీరకోటిరెడ్డి, బిఅర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, పోకల రాజు, కరుణాకర్‌రెడ్డి,పాలుట్ల బాబయ్య, పాక్స్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, సర్పంచులు చౌగాని బిక్షంగౌడ్, చిర్ర మల్లయ్యయాదవ్, నాయకురాలు కోదాటి రమ, పెండ్యాల పద్మ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రధాత భాస్కర్‌రావును గెలిపించుకుందాం

## -ఎన్‌బిఅర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ

మిర్యాలగూడ, నవంబర్ 18 ప్రభాతవార్త మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేస్తున్న బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావుకు బాసటగా నిలిచి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని ఎన్‌బిఅర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ అన్నారు. శనివారం పట్టణంలోని 38వ వార్డు ఇంచార్జి పెరుమాళ్ల జోజి అధ్వర్యంలో వినోభనగర్, ముత్తిరెడ్డికుంటలకు చెందిన కాంగ్రెస్,సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు సుమారు 300మంది సిద్ధార్థ సమక్షంలో బిఅర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన నాగయ్య, మర్రి జోజి, ప్రభాకర్, గోపి, తేజ, శాంతికుమార్, రాహుల్ తదితరులకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా అహ్వానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈనెల 30న




జరిగే ఎన్నికల్లో భాస్కర్‌రావు విజయాన్ని కాంక్షించే వారందరు కారు గుర్తుపై ఓటేసి గెలిపించి అభివృద్ధిని కొనసాగించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ నాయకులు బల్లెం అయోధ్య, కోడిరెక్క చిన్నప్ప, మట్టయ్య, అశోక్, చంటి పాల్గొన్నారు.

# విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి

మిర్యాలగూడ క్రైం,నవంబర్ 18 ప్రభాతవార్త విద్యుత్‌షాక్‌కు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటనపై కుటుంబ సభ్యులు శనివారం మిర్యాలగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామంలో ఈనెల 17న తంతెనపల్లి భగవాన్(62) అనే రైతు పొలం దగ్గర విద్యుత్ తీగలు మరమ్మతులు చేస్తూ షాక్‌కు గురై మృతి చెందాడు. భగవాన్ మృతిపై విచారణ జరపాలని కోరుతూ అతని కొడుకు అంజయ్య రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మిర్యాలగూడ వార్త



# కెటిఅర్ సమక్షంలో బిఅర్ఎస్‌లో చేరిన అమరేందర్‌రెడ్డి

మిర్యాలగూడ, నవంబర్ 18 ప్రభాతవార్త




టిపిసిసి కార్యదర్శి అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఅర్ఎస్ కార్యానిర్వాహణక అధ్యక్షులు కల్వకుంట్ల తారాక రామారావు సమక్షంలో శనివారం బిఅర్ఎస్‌లో చేరారు. మిర్యాలగూడ బిఅర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి నల్లమోత ు భాస్కర్‌రావు, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, రైతుబంధు జిల్లా సమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌లతో కలిసి హైద్రాబాద్‌లో బిఅర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా అయనకు పార్టీ కండువా కప్పి స్వాగతించారు. అనంతరం అయన మాట్లాడుతూ తెలంగాణ మలి ఉద్యమకారుడుగా పనిచేసిన తాను తన సొంతగూటికి చేరుకోవడం సంతృప్తినిచ్చిందన్నారు. భాస్కర్‌రావు గెలుపు కొరకు పనిచేస్తానన్నారు. వారి వెంట పార్టీ నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డిలున్నారు.

# పతి గెలుపు కొరకు సతీ ఇంటింటి ప్రచారం

మిర్యాలగూడ, నవంబర్ 18 ప్రభాతవార్త



మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా అహర్నిశలు పనిచేస్తున్న బిఅర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు విజయాన్ని అకాంక్షిస్తూ అయన సతీమణి నల్లమోతు జయ శనివారం పలువురు మహిళా నాయకురాళ్లతో కలిసి ఎన్నికల ప్రణాళికపత్రాలతో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. పట్టణంలోని నాగార్జుననగర్, ముత్తిరెడ్డికుంట తదితర అవాసకాలనీల్లో అమె ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గత పదేళ్లుగా భాస్కర్‌రావు అధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణం ఎంతో అభివృద్ధి చెందిందని, అదే విధంగా పట్టణంలోని అన్ని వార్డులోని అర్హులైన వారందరికి వందలకోట్ల సంక్షేమ పథకాలు అందించారన్నారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలు కొనసాగాలంటే బిఅర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు కారుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. అమె వెంట మున్సిపల్ కౌన్సిలర్ పత్తిపాటి సంజాతనవాబ్, తదితర బిఅర్ఎస్ నాయకులున్నారు.

# ఒక్కసారి అవకాశం ఇస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త :

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వాలని,ఎమ్మెల్యేగా తనకు ఒకసారి అవకాశం ఇస్తే ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. బుగ్గారం మండలంలో గంగాపూర్ గ్రామంతో పాటు ఇతర గ్రామాల్లో ఓడిపోయానని,అయినప్పటికీ నిరంతరం ప్రజల వెంటనే ఉన్నానని,ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేశానని అన్నారు. దళిత సంక్షేమం కోసం దళితబంధు అందిస్తున్నామని భారాస ప్రభుత్వం ఒకవైపు చెప్తుండగా ధర్మపురి నియోజకవర్గంలో అనర్హులైన బారాసా ప్రజా ప్రతినిధులను దళితబంధు కోసం ఎంపిక చేయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం



కృషి చేస్తానని,ప్రజలందరూ ఆశీర్వదించి ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. ఇట్టి ప్రచార కార్యక్రమంలో గ్రామంలో అధిక సంఖ్య హాజరుకాగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని వారిని లక్ష్మణ్‌కుమార్ కోరారు.

# గడగడపకు కాంగ్రెస్ ప్రచారం

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని వెంగళాయిపేట గ్రామంలో శనివారం మండల కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్ అధ్వర్యంలో అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు మద్దతుగా గడగడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓరుగల శ్రీనివాస్, పూసాల తిరుపతి, కడారి తిరుపతి, బండారి శ్రీనివాస్, తోట మల్లేశం, కట్ల సత్తయ్య, మురళి, చెట్ల కిషన్, కట్ల శ్రీనివాస్, కుంచె రాజేంధర్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలుగా సింగసాని విజయలక్ష్మీ


పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని సుద్దపల్లి గ్రామ ఎంపిటిసీ సింగసాని విజయలక్ష్మీని కాంగ్రెస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలుగా నియమిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళ అ ధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మీ రెడ్డి శనివారం ఉత్తర్యులు జారీ చేశారు. ఈ సందర్బంగా సింగసాని విజయలక్ష్మీ స్వా మి మాట్లాడుతూ నా ని యా మాకానికి సహకరించిన ఎమ్మె ల్సీ జీవన్ రెడ్డి, డిసీసీ అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్, సర్పంచ్ తాటిపర్తి శోభరాణికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పేద యువతి వివాహానికి ఆర్థిక సహాయం

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని నంచర్ల గ్రామానికి చెందిన పురం భూలక్ష్మీ కూతురు పేద యువతి వివాహానికి శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో దాతలు ఆర్థిక సహాయం అందించారు. యువతి వివాహం చేసేందుకు ఆర్థిక స్థోమత లేదని ట్రస్ట్ సభ్యుల దృష్టికి తీసుకెళ్లటంతో దాతల సహాయంతో వివాహ ఖర్చులకు రూ.46 వేయిలు, పుస్తెలు మెట్టెలు, వివాహానికి కావలసిన సరుకులు శనివారం యువతి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు పెంట శ్రీనివాస్, చేపూరి మల్లేష్ గౌడ్, కమలశ్రీ, సత్యనారయణ రావు, చేపూరి సంతోష్ గౌడ్, చింతపండు విఠల్ ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిక

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ జూలపల్లి మండల అధ్యక్షులు సంకేండ్ల లక్ష్మీ నరసయ్య,శివపల్లెలోని చింతకుంట విజయరమణారావు నివాసంలో బిఆర్ఎస్ పార్టీలో ఇమడలేక కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు విజ య రమణారావు అన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు విలువైనది

మోతె, నవంబర్ 18, ప్రభాతవార్త




ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనదని ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ కామేశ్వరి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాక్ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రధానోపాధ్యాయురాలు విద్యార్థులకు ఓటు యొక్క విలువను వివరించారు. ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆనందర్ కిషోర్, రామారావు, అంజద్‌ఖాన్, విజయలక్ష్మీ, శైలజ, శోభ తదితరులు పాల్గొన్నారు. .

# యాదాద్రిలో కార్తీకమాస విశేష పూజలతో భక్తుల కోలాహాలం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. కార్తీక మాసం కావడంతో యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి సమీపంలో కార్తీక మాస ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ కొండపైన స్వామివారి ఆలయ మాడవీధుల్లో ఏర్పాటు చేసినటువంటి కార్తీక దీపాలు వెలిగిస్తూ కొండ కింద గల సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో పెద్ద సంఖ్యలో సత్యనారాయణ స్వామివారి వ్రతాలలో పాల్గొన్నారు. భక్తులు ఈ క్రమంలో ఆలయానికి భక్తుల రద్దీ పెరుగుతుండడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కవలవకుండా త్వరగా స్వామివారి దర్శనం చేసుకునే విధంగా రూ.150 ప్రత్యేక దర్శనం క్యూ లైన్ ఇప్పటివరకు కొండపైన గల బస్సు వే దగ్గర నుండి ఉండేది శనివారం నుండి యాదాద్రి దేవస్థానం వారు భక్తుల సౌకర్యార్థం ఈ క్యూలైన్‌ని బాలాలయం సమీపంలో గల పాత్ర ప్రోటోకాల్ ఆఫీస్ వద్ద నుంచి నేరుగా స్వామివారి ఆలయానికి చేరుకునే విధంగా భక్తులకు కొంత సౌకర్యవంతంగా ఉండే విధంగా క్యూలైన్ మార్చడం జరిగింది. ఇదేవిధంగా కొండపైన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చిన్న చిన్న మార్పులు చేర్పులతో భక్తుల సౌకర్యార్థం యాదాద్రి దేవస్థానం వారు కార్తీకమాస ఏర్పాట్లు చేస్తున్నారు.

# బిజెపి బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాంగ్రెస్లో చేరిక

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామానికి చెందిన బిజెపి బీసీ సెల్ మండల అధ్యక్షుడు అమరగొండ గంగయ్య బిజెపి నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామరాజేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లో చేర్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయరమణారావు గెలుపుకు కృషి చేయాలని కోరారు. శుక్రవారం బిజెపి అభ్యర్థి దుగ్యాల ప్రదీప్‌రావు ఎలిగేడులో నిర్వహించిన ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న గంగయ్య ఒక్క రోజులోనే పార్టీ మారడం ఆసక్తిగా మారింది. ఈ కార్యక్రమంలో సర్పంచి సింగిరెడ్డి ఎల్ల వ్వ,ం ాజేశ్వర్‌రెడ్డి,ఎలిగేడు ఉపసర్పంచ్ కె.వెంకటేశ్వరరావు,కాంగ్రెస్ నాయకులు మామిడాల రమేష్,అమ్ముల శ్రీనివాస్ పాటు పలువురు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఉపాధ్యాయులు చదువుల్లో బలహీనంగా ఉన్న విద్యార్థులపై దృష్టి పెట్టాలని స్టేట్ అబ్జర్వర్ ఉషారాణి అన్నారు. శనివారం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఎలిగేడు,సుల్తానాబాద్,జూలపల్లి,ధర్మారం మండలాల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఆరు 9వ తరగతి వరకు ప్రవేశపెట్టిన ఉన్నతి కార్యక్రమంలో వెనుకబడిన విద్యార్థుల పట్ల తీసుకోవాల్సిన ప్రత్యేక శ్రద్ధపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ డాక్టర్ పిఎం షేక్ నోడల్ అధికారి నరేంద్ర చారి,సుల్తాన్‌పూర్ ప్రధానోపాధ్యాయుడు దేవేందర్‌రావు,సిఆర్పిలు లక్ష్మీనారాయణ,యూసఫ్ శ్వేతలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన బారాసా నాయకుడు

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి మండలం రాజారాం గ్రామానికి చెందిన బారాసా నాయకుడు రంగు అశోక్ శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్‌లోకి చేరారు. సందర్బంగా లక్ష్మణ్‌కుమార్ అతనికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. కాంగ్రెస్ గెలుపు కోసం తనవంతు కృషి చేస్తానని అశోక్ అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్,వేముల రాజేష్,కుంట సుధాకర్,కస్తూరి శ్రీనివాస్,జక్కు రవీంధర్,గడ్డం భాస్కర్‌రెడ్డి,ఆశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి

## బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత



*ఆలేరు, నవంబర్ 18, ప్రభాతవార్త:*
సంక్షేమ ప్రబుత్వాన్ని మరోసారి ఆశీర్వదించి బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి కోరారు. శనివారం రోజున ఎన్నికల ప్రచారంలో బాగంగా కొలనుపాక, రాఘవాపురం, రాజనగరం, బైరాం నగర్, గుండగూడెం, శివలాల్ తండా, పటేల్ గూడెం, శ్రీనివాసపురం, వివిధ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సునీతకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 11 సార్లు రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ అవినీతికి అరాచకాలకు పెద్దపీట వేస్తూ అభివృద్ధికి ఆమడ దూరంగా నిలిచిందని విమర్శించారు. లక్ష రూపాయల నిధుల కోసం సంవత్సరాల పాటు కార్యాలయాలు చుట్టే దుర్భర పరిస్థితులు ఉండేవని అన్నారు. కొనసాగుతున్న అభివృద్ధి సంక్షేమం మరింత ముందుకు వెళ్లాలంటే రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని నిండు మనస్సుతో ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుధాగాని హరిశంకర్‌గౌడ్, కొలనుపాక గ్రామసర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, మదర్‌డైరీ డైరెక్టర్ దొంతిరి సోమిరెడ్డి, రాఘవపురం సర్పంచ్ బక్క రాంప్రసాద్, పరిదే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామికి వెండి కిరిటాలు బహుకరణ



*నూతనకల్, నవంబర్ 18, ప్రభాతవార్త:*
రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో గల శ్రీ సీతారామచంద్రస్వామి, లక్ష్మణుడు, హనుమాన్ దేవతా ఉత్సవ మూర్తులకు యాదాద్రి భువనగిరి జిల్లా లింగోజిగూడెం గ్రామానికి చెందిన కొంగరి రమేస్ కళమ్మ దంపతులు 50 వేల రూపాయల వ్యయంతో వెండి కిరిటాలను తయారు చేయించి శనివారం స్వామివారలకు బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారా మచ ంద్ర్ స్వామి విగ్రహమూర్లుకు కిరిటాలన్ు చేయించే బ్యాగం ఆభగవంతుడు మాకు కలిగించినందుకుక మా జన్మ ధన్యమైందని హర్షం వ్యక్తం చేశారు. స్థానిక సర్పంచ్ కనకటి సునీత వెంకన్న, ఆలయ చైర్మన్ కనకటి పల్ల వెంకన్నలు కిరిటాలు బహుకరించిన దాతలను సన్మానించి గ్రామం తరపున వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం దాత సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జక్కి పరమేష్‌గౌడ్, ఉపసర్పంచ్ మన్నెం రమేష్, గ్రామశాఖ అద్యక్షులు పెద్దింటి మదు, కనకటి శ్రవణ్, అనంతుల రాజు, మన్నెం శంకర్, పండితులు హగ్రీవాచార్యులు, దాత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తండ్రి గెలుపుకై తనయుడు రాత్రింభవల్లు విస్తృత ప్రచారం



*వలిగొండ ప్రభాతవార్త:*
భునవగిరి శాసనసభ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి తనయుడు కుంభం శ్రీరాం రెడ్డి తన తండ్రిని గెలిపించాలని రాత్రింభవల్లు అని చూడకుండా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నాడు. ఆయన ప్రచారం నిర్వహిస్తుండగా ఆయా గ్రామాలలోని యువకులు ఆయనతో నడిచి హస్తం గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను వేడుకుంటున్న తీరును చూసి ప్రజలు ఆయనకు ఫిదా అయి ప్రచారంలో ఆయనతో పాల్గొని ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆయనకు ప్రజలు మంగళహారతులతో ఆహ్వానం పలికి స్వాగతిస్తూ మీ నాన్నను, మా నాయకున్ని గెలిపిస్తామని ప్రజలు హామీ ఇస్తున్నారు. నాన్నను గెలిపిస్తే నాన్న స్థానికంగా ఉండి మీకు వెన్నుదన్నుగా ఉంటాడని, ఆయనతో పాటు నేను కూడా ప్రజలకే సేవ చేస్తానని, ప్రజల మన్ననలు పొందుతున్నాడు. శనివారం పట్టణంలోని ఖిలానగర్‌లో ప్రచారం నిర్వహిస్తుండగా నగర వాసులంతా ఆయనతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు, కుంభం అభిమానులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో భారీ చేరికలు

## -యాదగిరిగుట్ట పట్టణంలోని ఆటో కార్మికులు బీఆర్ఎస్‌లో చేరిక



*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*
యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో ఆలేరు నియోజకవర్గ వివిధ గ్రామాల నుండి బీఆర్ఎస్‌లో భారీ చేరికలు యాదగిరిగుట్ట పట్టణ ఆటో కార్మికులు సుమారు 300 మంది కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. బొమ్మలరామారాం మండలం పెద్ద తండా నుంచి వందమంది, విశ్వబ్రహ్మణ సంఘం నుండి 150 మంది, యాదగిరిగుట్ట మండలం చెల్లేరు గ్రామం నుండి 100 మంది, తుర్కపల్లి మండలం ఇబ్రహీం పురం గ్రామం నుండి 100 మంది, గుండాల మండలం సీతారాంపురం గ్రామం నుండి సుమారు 150 మంది ఆయా పార్టీలకు రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి సాదరాంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. తప్పకుండ ఆలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలవబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆలేరు నియోజకవర్గంలోని ప్రజలు స్వచ్ఛందంగా చేరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్నటువంటి అభివృద్ధిని చూసి ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని ముచ్చటగా మూడోసారి గెలిపించుకోవాలని కోరుకొని పార్టీలో చేరుతూ తప్పకుండా తమవంతుగా కారు గుర్తుపై ఓటు వేసి ముచ్చటగా మూడోసారి గెలిపించు్కుంటా మని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ కూడా కారు గుర్తుపై ఓటు వేసి తమను గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను కోరారు.

# సూర్యాపేట వార్త

## ప్రజాస్వామ్యంలో ఓటు విలువైనది

*మోతె, నవంబర్ 18, ప్రభాతవార్త*



ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనదని ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ కామేశ్వరి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాక్ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రధానోపాధ్యాయురాలు విద్యార్థులకు ఓటు యొక్క విలువను వివరించారు. ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆనందర్ కిషోర్, రామారావు, అంజద్‌ఖాన్, విజయలక్ష్మీ, శైలజ, శోభ తదితరులు పాల్గొన్నారు. .

## యాదాద్రిలో కార్తీకమాస విశేష పూజలతో భక్తుల కోలాహాలం

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. కార్తీక మాసం కావడంతో యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి సమీపంలో కార్తీక మాస ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ కొండపైన స్వామివారి ఆలయ మాడవీధుల్లో ఏర్పాటు చేసినటువంటి కార్తీక దీపాలు వెలిగిస్తూ కొండ కింద గల సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో పెద్ద సంఖ్యలో సత్యనారాయణ స్వామివారి వ్రతాలలో పాల్గొన్నారు. భక్తులు ఈ క్రమంలో ఆలయానికి భక్తుల రద్దీ పెరుగుతుండడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కవలవకుండా త్వరగా స్వామివారి దర్శనం చేసుకునే విధంగా రూ.150 ప్రత్యేక దర్శనం క్యూ లైన్ ఇప్పటివరకు కొండపైన గల బస్సు వే దగ్గర నుండి ఉండేది శనివారం నుండి యాదాద్రి దేవస్థానం వారు భక్తుల సౌకర్యార్థం ఈ క్యూలైన్‌ని బాలాలయం సమీపంలో గల పాత్ర ప్రోటోకాల్ ఆఫీస్ వద్ద నుంచి నేరుగా స్వామివారి ఆలయానికి చేరుకునే విధంగా భక్తులకు కొంత సౌకర్యవంతంగా ఉండే విధంగా క్యూలైన్ మార్చడం జరిగింది. ఇదేవిధంగా కొండపైన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చిన్న చిన్న మార్పులు చేర్పులతో భక్తుల సౌకర్యార్థం యాదాద్రి దేవస్థానం వారు కార్తీకమాస ఏర్పాట్లు చేస్తున్నారు.

## బిఆర్ఎస్‌లో జల హరిజనుల భారీగా చేరికలు

*రాజాపేట ప్రభాతవార్త:*
రాజాపేట మండలం జాల గ్రామ హరి జనులు శనివారం 100 మంది బిఆర్ఎస్ పార్టీలో మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డిల ఆధ్వర్యంలో మహేందర్ సమక్షంలో చేరారు. సునీత మహేందర్ రెడ్డిని గెలిపిస్తామని హామీ ఇచ్చారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల సమస్యలు పరిష్కారం

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్

మంథని రూరల్ - ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మంథని మండలంలోని ఆరెంద, మల్లారం, వెంకటాపూర్ గ్రామాలకు చెందిన కాళేశ్వరం ప్రాజెక్టు భూనిర్వాసితుల సమస్యలు ముంపు సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారం అవుతాయని మండల కాంగ్రెస్‌అధ్యక్షుడు అయిలి ప్రసాద్ అన్నారు. శనివారం మంథని మండలం ఆరెంద, మల్లారం, వెంకటాపూర్ గ్రామాల్లో ఎంపిపి కొండ శంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు నూకల బానయ్య, మండల వైస్ ఎంపిపి స్వరూప్‌రెడ్డితో కలసి కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అధ్వర్యంలో రూపొందించిన మ్యానిఫెస్టో ద్వార అన్ని వర్గాల వారికి పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుద్వార ముంపుకు గురయ్యే రైతులకు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అండగా ఉండి వారికి న్యాయం చేస్తారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మంథని మండలంలోని రైతులు ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని గ్రామాల వారు పూర్తిస్థాయిలో నష్టపోతున్నను వారికి ప్రభుత్వం ఇంతవరకు నష్టపరిహారం చెల్లించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యను ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పరిష్కరిస్తాడని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. అదేవిదంగా మ్యానిఫెస్టోలో చెప్పినవన్ని తప్పకుండా అమలు చేయటం జరుగుతుందన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలను కాంగ్రెస్ పార్టీ



అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రసిండెంట్ బూడిద శంకర్, మాజీ ఎంపిటిసి కుడుదుల వెంకన్న, యూత్ కాం గ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, మంథని కౌన్సిలర్ పెంద్రు రమసురేష్‌రెడ్డి, ఎక్లాస్‌పూర్ సర్పంచ్ చెన్నవేన సదానందం, పోతారం సర్పంచ్ జాగరి సదానందం, ఎంపిటిసిలు పెండ్లి చైతన్య ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జనగామ రత్నదీప నర్సింగరావు, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, ఊట్ల అనిల్‌రెడ్డి, జోడు రమేష్, కాంగ్రెస్ నాయకులు ఆజీంఖాన్, పోలు శివ, కొమ్మిడి నరేష్, పురుషోత్తంరెడ్డి, అయేషా ఫాతిమా, కూర విజయ, మూల సరోజన, మార్పాక నిహారికతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మంథని పట్టణ బిఆర్ఎస్ ప్రచార కార్యదర్శిగా ఎంఎస్‌రెడ్డి

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణ బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శిగా మందల సత్యనారాయణరెడ్డిని నియమిస్తూ బిఆర్ఎస్ అభ్యర్థి నియోజకవర్గం ఇంఛార్జీ పుట్ట మధు నియామాక ఉత్తర్వులు అందించారు. శనివారం రాజగృహాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పుట్ట మదు ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రచారాన్ని మరింత వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సందీప్‌రావు, ఇల్లెందుల రాము తదితరులు పాల్గొన్నారు.

# మన భవిష్యత్తు బాగుపడాలంటే బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలి

## మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ

మంథని - ప్రభాతవార్త

మంథని ప్రాంత ప్రజల భవిష్యత్తు బాగుపడాలంటే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసి పుట్ట మధును ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అన్నారు. శనివారం మంథని మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ బిఆర్ఎస్ మ్యానిఫెస్టోను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంథని ఎమ్మెల్యేగా ఉన్న నాలుగు సంవత్సరాల్లో పుట్ట మదు చేసిన అభివృద్ధి పనులను ప్రజలు చూడాలన్నారు. 40ఏండ్లు కాని అబివృద్ధి కేవలం నాలుగు సంత్సరాల్లో జరిగిందన్నారు. మంథని ప్రాంతానికి పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వార చేసిన సేవలను ఆమె గుర్తు చేశారు. ఎన్నికలు రాగానే కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లోకి వచ్చి ఓట్లు అడుగుతున్నారని అలాంటి వారికి తగిన విధంగా గుణపాఠం చెప్పాలన్నారు. ఓట్ల కోసం గ్యారెంటీ లేని పథకాలను ప్రజలకు చెపుతున్నారని కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తే కర్నాటక తరహాలో గోసపడుతామన్నారు. గతంలో ఓట్లు వేసి



గెలిపించిన ఎమ్మెల్యే ఏం అభివృద్ధి చేశాడో ప్రజలు వివరించాలన్నారు. మన భవిష్యత్తు కోసం మన బిడ్డల భవిష్యత్తు కోసం బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసి పుట్ట మధును గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, పట్టణ అధ్యక్షుడు బత్తుల సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలు బుద్దార్థి రాణి, కౌన్సిలర్లు నక్క నాగేం ద్ర శంకర్, వికె రవి, కుర్ర లింగయ్యతో పాటు బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు

## మంథని డివిజన్ మున్నూరు కాపు అధ్యక్షుడు పార్వతి కిరణ్

మంథని - ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం రా ష్ట్రంలో ఏర్పడిన వెంటనే మునూ న్రు కాపు కొర్పొరేషన్‌ను ఏర్పాటుకు కృషిచేస్తామని కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పొందుపర్చి నందుకు మా



ృనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్ది ళ్ల శ్రీధం ాబాబుకు మంథని డివిజ న్ మున న్నారు కాపు సంఘం అద్యక షుడు పార్వతి కిరణ్ కృతజ్ఞ తలు తెలిపారు. ఇటీవల మంథనిలో మున్నూకారు సంఘం ఆధ్వ ర్యంలో మ్యాని ఫెస్టో కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు మున్నూరు కాపు కొర్పోరేషన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇచ్చిన నేపథ్యంలో తమ వినతిని పరిగణంలోకి తీసుకుని టిపిసిసి ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్పటం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆయన శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆదరించి ఆశీర్వదిస్తే సేవకుడిలా పనిచేస్తా

## బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు

మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గ ం ప్రజలు తనను ఆదరించి ఆశీర్వదిస్తే ఒక సేవకుడిలా పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీవారు అబద్దాలతో అధికారం కోసం ఆరాటపడుతున్నారని బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు అన్నారు. శనివారం మంథని నియోజకవర గ ంలోని మహా ముత్తారం మండలం నిమ్మ గూడెం, యత్నారం, సింగంపల్లి, రెడ్డిపల్లి, స్థంభంపల్లి పికె, రేగులగూడెం, జిల్లపల్లె, మా దారం, వజినెపల్లి, స ్థం భం పల్లి పిపి, ములుగుపల్లి, పో చారం, ఊట్లపల్లి గ్రామాల్లో



ఆయన ఎన్నికల ప్రచారాన్ని ని ర్వహించారు. ఈ సందర ్భంగా ఆ యన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కెసిఆర్ నాయకత్వంలో మహాముత్తారం మండలాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేశామన్నారు. గతంలోని ప్రభుత్వాలు మారుమూల గ్రామాల అభివృద్దిని మరిచిపోయిందన్నారు. తాను నాలుగేళ్లలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే ఏం చేయని వ్యక్తి మళ్లీ ఓట్ల సమయంలో అబద్దాలతో ముందుకు వస్తున్నాడని ఆయన అన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో 411పేజీలతో పుస్తకాన్ని పంచుతూ ప్రజలను మోసం చేయటానికి చూస్తునా ్నరని వారిని ఎవరూ నమ్మేస్థితిలో లేరన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రక టించిన మ్యానిఫెసో ్టను అధి కారంలోకి రాగానే అమలు చేసా ్తమన్నారు. ఒక వైపు ప్రభుత్వ పథకాలతో పాటు తాను స్వంతగా కొని ్న సేవా కార్యక్రమాలు చేప ట్టనున్నట్లు తెలిపారు. కాటారం మండల కే ంద్రంగా ఏడాదికోకసారి పేదింటి ఆడ బిడ్డలకు సామూహిక వివాహాలు చేయించటంతో పాటు హైద ారాబాద్‌లో ఉన్నత చదువులు చదువుకునే వారికి ఉచిత హస్టల్ వసతి ఏర్పాటు చేస్తామని తెలిపారు. తాను ఇచ్చిన మాటలకు కట్టుబడి పనిచేస్తానని రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,

# చేసిన అభివృద్ధి పనులే గెలుపుకునాంది

చెన్నారావుపేట, నవంబర్ 18, ప్రభాతవార్త

మండలంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులే మరోసారి అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపుకునే నాంది పలుకుతాయని బిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి అన్నారు. చెన్నారావు పేట రాజీవ్‌నగర్ కాలనీలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు శనివారం ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు బిఆర్ఎస్ ప్రభుత్వ చేసిన అభివృద్ధి పనులు చేయబోనే పనులు సంక్షేమాభివృద్ధి పనులు వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎల్లప్పుడు బిఆర్ఎస్ చెంతే ఉంటారన్నారు. కార్యకర్తలు ఐక్యంగా ఉండి పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, కంది కృష్ణచైతన్యరెడ్డి, మాదాసి కుమారస్వామి, నర్మెట్ట సాంబయ్య, సాదు నర్సింగరావు, కుసుమ నరేందర్, కందకట్ల సాంబయ్య, కుమారస్వామి, గట్ల కృష్ణయ్య, గొడిశాల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత

మేళ్ళచెరువు నవంబర్ 18 ప్రభాతవార్త

స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ పరిశ్రమ ఆవరణలో, గనుల ప్రాంతంలో శనివారం జరిగిన స్వచ్ఛ భారత్,స్వచ్ఛతా పక్వాడా కార ్యక్రమాలలో పరిశ్రమ ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పరి శ్రమ ప్రారంభం నుంచి నేటి వరకు పరిసరాల పరిశుభ్రతకు, పర్యావరణ పరిరక్షణకు, భారీస్థాయిలో మొక్కలు నాటి చెట్లను పెంచేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. కేంద్ర గనుల మంత్రిత్వశాఖ మరియు ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ ఆదేశాల మేరకు ఈనెల 30వ తేది వరకు ప్రతినిత్యం స్వచ్ఛ భారత్ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో పరిశ్రమ అధికారులు, మైన్ ్స జిఎం శ్రీనివా సరావు, అప్పలరాజు, సూర్యనారాయణరాజుతోపాటు అన్ని శాఖల, అన్ని విభాగాల అధిపతులు, అధిక సంఖ ్యలో ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.



## నాగారం బంగ్లాలో గాదరి సతీమణి ఇంటింటి ప్రచారం

నాగారం 18 ప్రభాతవార్త



నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లాలో శనివారం తుంగతుర్తి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ సతీమణి గాదరి కమల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడగడపకు తిరిగి బొట్టు పెట్టి కారు గుర్తుకు ఓటు వేసి గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపిపి కూరం మణి వెంకన్న, వైస్ ఎంపిపి గుంతకండ్ల మణిమాల, కల్లెట్లపల్లి ఉప్పలయ్య, దోమల బాలమల్లు, రాంరెడ్డి, సర్పంచ్ కుంభం కర్ణాకర్, కన్నెబోయిన మల్లేష్, బెల్లి నరేష్, చిప్పలపల్లి సోమయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

కొండమల్లేపల్లి 18 ప్రభాతవార్త



కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్ రోడ్డులో గల రెయిన్‌బో స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఫ్యాన్సీ దుస్తుల పోటీ, డైలాగుల పోటీ, చిత్రలేఖనం, పాటలు, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు మరియు రకరకాల ఆటల పోటీలను నిర్వహించారు. విద్యార్థులు నృత్యాలతో, అందమైన వస్త్ర ధారణతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఆనంద్‌రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని విద్యార్థులందరు జవహర్‌లాల్ నెహ్రూను ఆదర్శంగా తీసుకోని సత్ప్రవర్తన కలిగి దేశం గర్వించదగ్గ పౌరులుగా ఎదిగి దేశాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఫర్హీన్ సూల్తానా, బాలయ్య, యశ్వంత్, నాగమణి, విజయలక్ష్మి, సంధ్య, ప్రత్యూష, ధనమ్మ, శైలజ, మాధవి, సువర్ణ, ఉమామహేశ్వరి, శోభరాణి, ధనలక్ష్మి, నిరీక్షణ, నిఖిత, దీపిక, సరస్వతి, రాధిక, అశ్విత, సుజాత, సుష్మ, స్వాతి, కళ్యాణి, శోభరాణి, కీర్తిచందన, పిఈటి సంధ్య, డ్యాన్స్ మాస్టర్ చిన్నా, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భోజన వసతి కల్పించిన పుల్లూరు ఉపేందర్ గుప్తా

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలోని బిర్రు నర్సింలు అంత్యక్రియల అనంతరం పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ పుల్లూరు ఉపేందర్ గుప్తా పుల్లూరు నాగభూషణం జ్ఞాపకార్థం మృతుని కుటుంబ సభ్యులకు, బంధువులకు భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా పలువురు ఉపేందర్‌ను అభినందించారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి

### యాదగిరిగుట్ట రూరల్ సిఐ సురేందర్ రెడ్డి

రాజాపేట ప్రభాతవార్త:




ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా జరుపుకోవాలని యాదగిరిగుట్ట రూరల్ సీఐ సురేందర్ రెడ్డి అన్నారు. శనివారం రాజాపేట మండలం సమస్యాత్మక గ్రామమైన రఘునాథపురం ఫ్లాగ్ మార్చ్ పోలీసు సిపిఎఫ్ జవాన్లతో కలిసి నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో ప్రధాన వీధుల గుండా ఫ్లాగ్ మార్చు కొనసాగించి ఓటర్లకు మనోధైర్యాన్ని నింపారు. రాజాపేట ఎస్ఐ సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

## రాజాపేట బీజేవైఎం అధ్యక్షులుగా వేణుగోపాల్

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల సమావేశంలో శనివారం బీజేవైఎం రాజాపేట టౌన్ అధ్యక్షులుగా సంగం వేణుగోపాల్‌ని ఏకగ్రీవం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజీవైఎం మండల అధ్యక్షులు బురుగు శేఖర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కోయ మధు, మార్క శివ, సట్టు రవీందర్, ఎర్ర చిన్న, ఐరెని పరుశురాం, కోయ యాకుబ్, దోమల అంజి, ఊట్కూరి సాయి, చాలమనపల్లి సాయి, సాధనబోయిన విగ్నేష్, నాయకులు పాల్గొన్నారు.

## రాజాపేటలో ఎమ్మెల్యే కూతురు ప్రచారం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలో ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కూతురు అంజలి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ మూడోసారి తన అమ్మను గెలిపించాలని, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజాపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, సంధిల వాణి భాస్కర్ గౌడ్, ఆడెపు రమాదేవి, సట్టు తిరుమలేశ, ఎర్రగోకుల జస్వంత్, మాడిశెట్టి సత్యనారాయణ, సందుల భాస్కర్ గౌడ్, గుర్రం నరసింహులు, కూతురు లింగం, బిళ్ళకుదురు రాజు, కోటయ్య, చింతల దాసు, చంద్రయ్య, రాజయ్య, సట్టు సిద్ధులు తదితరులు ఉన్నారు.




## ఘనంగా విష్ణుసహస్రనామ పారాయణములు

మేళ్ళచెరువు నవంబర్ 18 ప్రభాతవార్త

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్‌కాలనీలో గల శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివార కార్తీక మాసో త్సవ కారక్రమాల్లో భాగంగా విష్ణుసహస్రనామ పారాయణములు, అభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, ఆకాశ దీపోత్సవములు, దీపప్రార్ధనలు, పల్లకీ సేవలు అత్యంత ఘనంగా జరిగాయి. స్థానిక అన్ని దేవాలయాలలలో కార్తీక మాసోత్సవములు, ఆకాశ దీపోత్సవములు, దీప ప్రార్ధనలు, విశేష అర్చనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భానుకిరణ్‌శర్మ, సురేంద్రశర్మ, సుధాకరశర్మ, ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, వెంకటప్రసాదాచార్యులు, వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మఠంపల్లి చెక్‌పోస్ట్ వద్ద భారీగా నల్లబెల్లం పట్టివేత

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 18 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని ఆం ధ్రా సరిహద్దు కృష్ణానది వద్ద ఉన్న మట్టపల్లి చెక్ పోస్ట్ వద్ద శనివారం హుజూర్‌నగర్ ఎక్సైజ్ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తుండగా భారీగా నల్లబెల్లం పట్టుబడింది. హుజూర్‌నగర్ ఎక్సైజ్ సిఐ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్‌లోని స్టువర్ట్‌పురంకు చెం దిన గంజి కాలేన్ అనే వ్యక్తి చిత్తూరు నుండి వరంగల్‌కు అశోకా లేలాండ్ వాహనంలో 3వేల కేజీల నల్లబెల్లంతోపాటు 50 కేజీల పటికను తరలిస్తుండగా పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో మఠంపల్లి ఎస్ఐ బాలకృష్ణ, చెక్‌పోస్ట్ సిబ్బంది జయరాజ్, ఎస్ఐలు వెంకన్న, దివ్య, జగన్ మోహన్‌రెడ్డి, సిబ్బంది నాగయ్య, రవి, నాగరాజు, నరేష్, ప్రవీణ్, నాగమణి, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 18 ప్రభాతవార్త



హుజూర్‌నగర్‌లోని ఎండిఆర్, భవిత పాఠశాలల్లో శనివారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండిఆర్ పాఠశాలలోని 250 మంది విదా ్యర్థులు జాతీయ నాయకులుగా, ఉపాధ్యాయులుగా, జిల్లా కలెక్టర్, విద్యాధికారితోపాటు పలు అధికారుల వేషధారణలతో తమ అభినయాన్ని ప్రదర్శించారు. పాఠశాల చైర్మన్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ చిన్నతనం నుండే విద్యార్థులు సమాజం, సంస్కృతి స ంప్రదాయాలపట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిని ్సపాల్ నలబోలు భూపాల్‌రెడ్డి, భవిత టాలె ంట్ స్కూల్ ప్రిన్సిపాల్ చీకూరి రాజేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బిటి రోడ్లన్నీ ధాన్యం మయం

## ఆరబెట్టేందుకు రైతులు ఆగమాగం

**గూడూరు, నవంబర్ 18, ప్రభాతవార్త**



దుక్కి దున్నుడు మొదలు పండిన పంటను అమ్ముకునే వరకు రైతు పడే కష్టాలకు తరాలు మారినా తెర పడడం లేదు. వ్యవసాయాభివృద్ధికి నూతన సాంకేతిక విధానాలు, కొత్త ఒరవడితో యాజమాన్య పద్ధతులు ఆవిష్కృతమవుతున్నా రైతులకు మాత్రం పొలం దాటి రోడ్లెక్కాల్సిన పరిస్థితి తప్పడం లేదు. మక్క పండించినా, ధాన్యం దిగుబడి వచ్చినా వాటిని మార్కెటింగ్ చేసుకోవడానికి వాటిని సిద్ధం చేయడానికి కూడా కష్టం తప్పడం లేదు. దిగుబడి చేతికందే వరకు ఉండే టెన్షన్ ఒకటైతే పంటను కాంటా వేసే వరకు ఎదురయ్యే టెన్షన్ మరో టైపు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలైనా, సమీపంలోని వ్యవసాయ మార్కెట్లలోలైనా పంటను విక్రయించుకోవాలంటే తగిన నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సిందే. ప్రధానంగా గిట్టుబాటు ధర రావాలంటే తేమ శాతం నిర్ధేశించిన స్థాయిలో ఉండాలన్న నిబంధనలు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. కాంటాలు పెట్టే ముందు మక్కలు, ధాన్యంలో తేమశాతాన్ని తగ్గించుకోవడానికి వాటిని ఆరుబయలు ప్రాంతంలో ఆరబోయడానికి రైతులకు ఎప్పటికప్పుడు తిప్పలు తప్పడం లేదు. ఇందుకోసం ఎలాంటి వనరులు లేక ప్రత్యామ్నాయంగా రోడ్లనే రైతులు ఎంచుకుంటున్నారు. దీంతో మక్కల సీజన్‌లో, ధాన్యం సీజన్‌లో ప్రధాన రోడ్లన్నీ వీటి తోనే నిండిపోవడం ఈ మధ్య అనేక సంవత్సరాల నుండి చూస్తూనే ఉన్నాం. ఇటీవల కొనుగోలుదారులు రోడ్లపైనే నేరుగా సరుకు కాంటా కూడా వేస్తున్నారు. మక్కలు, ధాన్యం రోడ్లపై ఆరబెట్టేందుకు రైతులు పడరాని పాట్లు పడాల్సి వస్తోంది. మరోవైపు రోడ్లన్నీ వీటితో నిండిపోవడంతో ఆయా మార్గాల్లో వేళ్లే వాహనదారులకు కూడా ఇబ్బందులు తప్పడం లేదు. ఎక్కడ ఏ సమయంలో ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందో తెలియని పరిస్థితిలో ప్రాణాలు అరచేత పెట్టుకొని వాహనాలు నడపాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఒక విధంగా ఈ వ్యవహారం వాహనదారుల ప్రాణాలతో చెలగాటమేనని చెప్పవచ్చు. రోడ్లపై తమ పంటలను ఆరబోస్తున్న రైతులు రాత్రి, పగలు అక్కడే కాపలా కాయాల్సిన పరిస్థితి ఉంది. దొంగదొర భయం ఒకవైపు..గాలివాన టెన్షన్ మరోవైపు...పోయిన సీజన్‌లో అనుకోని వర్షాలు రైతులతో దోబూచులాడిన విషయం తెలిసిందే. పొద్దంతా కష్టపడి పంటను ఆరబెడితే సాయంత్రం వేళకు ఆకాశంలో మబ్బులు రావడం..భయంతో రైతులు ఆరబెట్టిన మక్కలు..ధాన్యం హడావిడిగా మళ్లీ బస్తాల్లోకి ఎత్తడం లేదంటే టార్పాలిన్లు కప్పి వాన నీటి నుండి కాపాడుకునే ప్రయత్నం చేయడం...ఇలా రైతులు, రైతుల కుటుంబాలవారు పడుతున్న అవస్తలు అనేకం చూసాం కూడా...ప్రస్తుతం వానాకాలం వరి పంట కోతలు ప్రారంభం కావడంతో ధాన్యాన్ని ఆరబెట్టేందుకు రైతులు మళ్లీ రోడ్లపైకి చేరుస్తున్నారు. ఏ రోడ్డుపై చూసినా ఆరబెట్టిన ధాన్యమే కనబడుతోంది. వాహనాల రాకపోకలకు అనధికారిక వన్‌వే ప్రయాణంగా మారింది. ఒకప్పుడు కూలీలతో వరి కోయించి మెద పెట్టే క్రమంలో కళ్లాల్లోనే దాదాపు ధాన్యం ఆరిపోయేది. పొలాల నుండి రైతులు నేరుగా ధాన్యం, గడ్డి ఇంటికి చేర్చి ఆ తర్వాత ధాన్యాన్ని మార్కెట్‌కి తరలించేవారు. ఇటీవలి సంవత్సరాలలో వరి కోత యంత్రాలను ఉపయోగిస్తున్న క్రమంలో కోసిన వరిని పచ్చి మీదనే నూర్పిడి చేస్తున్నారు. దీంతో తేమశాతం ఎక్కువగా ఉన్న ధాన్యాన్ని మార్కెటింగ్‌కు అనుగుణంగా రైతులు ఆరబెట్టాల్సి వస్తున్నది. ఇందుకోసం రోజుల తరబడి రోడ్లపైనే ధాన్యంతో మకాం పెట్టాల్సిన ఇబ్బందుల నుండి రైతులు బయటపడలేకపోతున్నారు. ప్రతి సీజన్‌లో రోడ్లపై వాహనదారులు కూడా రాజీ పడుతూ ప్రయాణించడం కూడా తప్పడం లేదు..!

# కాంగ్రెస్‌తోనే యువతకు బంగారు భవిష్యత్తు

## కాంగ్రెస్ అభ్యర్థి మురళినాయక్

**కేసముద్రం రూరల్, నవంబర్ 18, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే యువతకు బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందని మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళినాయక్ అన్నారు. శనివారం మండ లంలోని అమినాపురం, కల్వల, నారాయణపురం గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారని త్వరలో జరుగబోయే ఎన్ని కల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాదించడం ఖాయమన్నారు. బిఆర్ఎస్ పాలనలో విసుగుచెందిన ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు 3లక్షల వరకు వడ్డీలేని రుణం, 2లక్షల వరకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటి పథకాలను ఆరు నెలల్లోపు పూర్తిచేస్తామన్నారు. ఇప్పటికైనా యువత మెల్కొవాలని ఆయన సూచించారు. మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని నిరుద్యోగుల పాలిట నిర్లక్ష్యంగా వ్యవహరించిన బిఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. మేధావులు, విద్యావంతులు తమ కుటుంబంలో బిఆర్ఎస్ పార్టీ కొనసాగించిన రాచరిక పాలన గురించి, మన నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్‌నాయక్ నిరంకుశ పాలన గురించి పూర్తిస్థాయిలో వివరించాలని ఆయన కోరారు. సమయం తక్కువగా ఉన్నందున పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ విజయానికి కృషిచేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ప్రచారంలో ప్రతి గ్రామంలో వరసలు కలుపుతూ అవ్వ, తాతా, బాబాయి, అన్న, తమ్మి, అక్కా, చెల్లి అంటూ పలకరించి మీ యొక్క అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మీ ప్రాంతపు బిడ్డని అయిన నాకు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# చేసిన అభివృద్ధి పనులే గెలుపుకు నాంది

**చెన్నారావుపేట, నవంబర్ 18, ప్రభాతవార్త**

మండలంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులే



మరోసారి అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపుకునే నాంది పలుకుతాయని బిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి అన్నారు. చెన్నారావు పేట రాజీవ్‌నగర్ కాలనీలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు శనివారం ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు బిఆర్ఎస్ ప్రభుత్వ చేసిన అభివృద్ధి పనులు చేయబోనే పనులు సంక్షేమాభివృద్ధి పనులు వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎల్లప్పుడు బిఆర్ఎస్ చెంతే ఉంటారన్నారు. కార్యకర్తలు ఐక్యంగా ఉండి పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, కంది కృష్ణచైతన్యరెడ్డి, మాదాసి కుమారస్వామి, నర్మెట్ట సాంబయ్య, సాదు నర్సింగరావు, కుసుమ నరేందర్, కందకట్ల సాంబయ్య, కుమారస్వామి, గట్ల కృష్ణయ్య, గొడిశాల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గాధరి కిషోర్‌కుమార్ భారీ మెజార్టీతో గెలవాలని ప్రత్యేక పూజలు

**మోత్కూరు, ప్రభాతవార్త :**

తుంగతుర్తి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.గాధరి కిషోర్‌కుమార్ నవంబర్ 30వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవాలని శనివారం 7,8వ బూత్ ఇంచార్జులు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచి గోవర్ధన్, కొక్కుల సత్యనారాయణ, ఘనగాని నరసింహా, ఎం.డీ.మున్నీర్, రేగోటి సత్యనారాయణ, యలగందుల అమరేందర్, జాగిలాపురం ఉప్పలయ్య, పెండెం రాజారాం, దండ కిష్టయ్య, పోచం శ్రీనివాస్, ఎం.డీ.అమీర్, ఎం.డీ.అలీముద్దీన్, పసునూరి సురేష్, ఎం.డీ.షాబుద్దీన్, రేగోటి ఉషారాణి, మహేశ్వరం సుజాత, మహేశ్వరం హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల పోలింగ్‌స్టేషన్లను సందర్శించిన డిఎస్పీ

**అశ్వాపురం,నవంబర్18,ప్రభాతవార్త**



మండలంలోని నక్సల్స్ ప్రభావిత మారుమూల గ్రామాలైన తుమ్మలచెరువు గొందిగూడెం వెంకటాపు రంలో వున్న పోలింగ్ స్టేషన్లను శనివారం మణుగూ రు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ రాఘవేంద్రరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మారుమూల ప్రాంతాల ప్రజలు భారత రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును నిర్భయంగా ఎలాంటి ప్రలోభాలకు భయభ్రాంతులకు గురి కాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటును సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. అత్యవసర పరిస్థితులలో 100కు డయల్ చేస్తే పది నిమిషాలలో పోలీసులు మీ ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ రవీందర్ ఎస్సైలు సురేష్ తిరుపతిరావు సిబ్బంది పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఎన్నికల ఏర్పాట్లు పూర్తిచేయాలి

**- కలెక్టర్ సిక్తాపట్నాయక్**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ఎన్నికల విధుల నిర్వాహణలో అధికారులు ఎలాంటి లోపాలు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తాపట్నాయక్ న్నారు. శని వారం జిల్లాలోని రెండు అసెంబ్లీ నియోజక వర్గాలైన వరంగల్ పశ్చిమ, వరకాల అసెంబ్లీ ఎన్నికల నిర్వాహణకు ఈవీఎంలకు సంబంధించిన రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని కార్యాలయంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. హెచ్. ఎన్‌గోపా లక్ష్మణ్‌తో కలిసి సంబంధిత అధికారులతో ఈవీఎం రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. జిల్లాలోని పరకాల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 239 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. వరంగల్ పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 244 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. వాటికి సంబంధించి ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్



కలెక్టర్ మహేందర్‌జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్దా శుక్లా, ఆర్డీవోలు రమేష్, శ్రీనివాస్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈవి శ్రీనివాసరావు, రాంప్రసాదరావు, అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ మేరీస్ స్కూల్లో స్వయం పరిపాలన వేడుకలు

హసన్‌పర్తి,ప్రభాతవార్త

వరంగల్ మహానగరంలోని 66వ డివిజన్ హసన్‌పర్తిలో గల సెయింట్ మేరీస్ ఇంగ్లీస్ మీడియం పాఠశాలలో శనివారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి విధులు నిర్వహించి స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చిన్నారి విద్యార్థినిలు పట్టు చీరలను ధరించి నిజమైన టీచర్లుగా



వ వ్యవహరిస్తూ ఆనందంగా గడిపారు. ప్రతి రోజు తమకు విద్యను బోధించే టీచర్లను అనుకరిస్తూ బోధించడం విద్యార్థులను ఆకట్టుకుంది. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు వివిధ తరగతులకు సబ్జెక్టు వాయిసుగా బోధన నిర్వహించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బోధనలో తాము ఎదుర్కొన్న ఇబ్బందులను తాము అనుభవించిన అనుభూతులను వివరించారు కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ప్రధానమైనది

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 18 ప్రభాతవార్త :

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ప్రధానమైన ఆయుధమని, ప్రతీ ఒక్కరూ ఓటు వినియోగంలో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ప్రజాస్వామిక పద్ధతిలో సేవచేసే నాయకులను ఎన్నుకోవాలని ఇందుకు ఓటు విలువను ప్రతీ ఒక్కరు అవగతం చేసుకోవాలని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య అన్నారు. శనివారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు ఓటుపై ప్రజలను చైతన్యం చేయాలని ఆయన అన్నారు. విద్యార్థులు వివిధ ప్రాంతాలలో గ్రామాలలో పర్యటించి ఓటు విలువను తెలియచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఓటు ఉన్న ప్రతీ వ్యక్తి ప్రజాస్వామ్య బద్దంగా ఓటు సద్వినియోగం చేసుకోవాలని, ఇందుకు విద్యార్థులు ప్రజలను చైతన్యవంతులు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆచార్య హనుమంతు మాట్లాడుతూ దేశ భవిష్యత్‌ను నిర్దేశించేది ప్రజాస్వామ్య వ్యవస్థను దీనికి ప్రధానమైనది ఓటు అని ఓటుకు ఎంతో శక్తి ఉందని దాన్ని సద్వినియోగం చేసుకునే



అవకాశం ప్రజలకు ఉందన్నారు. ఐతే ఓటరు ప్రలోభాలకు లొంగకుండా ఆలోచించి ఓటు వేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగం అధ్యాపకులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ చందులాల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ కబడ్డీ టోర్నమెంట్ మహిళా టీం ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 18 ప్రభాతవార్త :

ఈనెల 22, 26మధ్య తమిళనాడు, కరైకుడిలోని అన్నామలై యూనివర్శిటీలో జరుగు సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ కబడ్డీ టోర్నమెంట్ మహిళా టీంను ఎంపిక చేసినట్లు విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య పి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో వరంగల్ టీఎస్‌డబ్ల్యుఆర్‌డీసీ నుంచి ఎస్.పూజిత, ఖమ్మం టీఎస్‌డబ్ల్యు ఆర్‌డీసీ నుంచి కె.భవాని, బి. ప్రియాంక, జె.అశ్విని,



ఎం.స్వప్న, ఖమ్మం డిఆర్ఎస్ డిగ్రీ కాలేజీ నుంచి కె.శ్రావణి, బొల్లికుంట వాగ్దేవి ఫార్మసీ కాలేజీ నుంచి పి.శిరీష, కొత్తగూడెం టీఎస్‌డబ్ల్యు ఆర్‌డీసీ నుంచి ఎం.కుసుమ, హన్మకొండ కాకతీయ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీనుంచి ఎ.చందన, ఆసిఫాబాద్ టీటీడబ్ల్యు ఆర్‌డీసీ నుంచి ఎ.సోంబాయి, వరంగల్ లాల్ బహదూర్ కాలేజీ నుంచి ఎ.మౌనిక, విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాల నుంచి బి.సుజాత ఉన్నారు. వీరికి కోచ్‌గా విశ్వవిద్యాల వ్యాయామ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎస్.కుమారస్వామి, మేనేజర్‌గా బొల్లికుంట వాగ్దేవి వ్యాయామ కళాశాల పిజికల్ డైరెక్టర్ కె.సునీల్‌రెడ్డి వ్యవహరిస్తారని ఆయన తెలిపారు. వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు వీరిని అభినందించారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



పరకాల, నవంబర్ 18, ప్రభాతవార్త

పరకాల పట్టణంలోని శారద విద్యాలయం ఉన్నత పాఠశాలలో స్వయం పాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులు, డీఈవో, ఇతర అధికారులుగా వ్యవహరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి భోదనోపకరణాలు, స్వయం అధ్యసన సామాగ్రితో చాలా చక్కగా తరగతులను నిర్వహించారు. బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. తరగతుల నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచిన చిన్నారులకు మొదటి బహుమతి, ద్వితీయ బహుమతి, తృతీయ బహుమతితో పాటు పాల్గొన్న విద్యార్థులందరికీ అభినందన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మార్క సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కృషి పట్టుదల,క్రమశిక్షణ ఉంటే జీవితంలో సాధించలేనిది ఏదీ ఉండదని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని అన్నారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలు చేరవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మన భవిష్యత్తు మన చేతిలో ఉంది

**- ఓటుతో సమాధానం చెబుదాం**

పర్వతగిరి, నవంబర్ 18, ప్రభాతవార్త



తెలంగాణ ప్రజల భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందని అందరి సంక్షేమం కోసం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు నడుం బిగించాల్సిన సమయం ఆసన్నమైందని నిద్రాహారాలు మాని అవినీతి ప్రభుత్వానికి చెక్‌పెట్టే దిశగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందికట్ల అనిల్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి దిలీప్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో అవినీతి అక్రమాలు భూకబ్జాలు, దొరతనం పెరిగిపోయిందని వాటికి స్వస్తి పలకాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంఒలకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు, పర్వతగిరి పట్టణ అధ్యక్షులు రామ్‌చందర్, రావూరు గ్రామ పార్టీ అధ్యక్షులు ఆబర్ల రవి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నీరటి ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బొట్ల కనకరాజు, బొట్ల వెంకన్న, లచ్చు, భాస్కర్, యూత్‌కాంగ్రెస్ నాయకులు రంజిత్, వంశీ, అఖిల్, సాయి, శ్రావణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

రాయపర్తి, నవంబర్ 18, ప్రభాతవార్త






మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండపల్లి భిక్షపతి శనివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, జెట్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి, రాయపర్తి పిఏసిఎస్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ ఎంపీపీ నాగపూరి రాంబాబు, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఉండటి సతీష్, పార్టీ ముఖ్య నాయకులు సదా శ్రీను, రావుల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు

పర్వతగిరి, నవంబర్ 18, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని విస్డమ్ పాఠశాలలో స్వయం పరిపాలన వేడుకలు విద్యార్థుల ఆనందోత్సవాలు, కోలాహాల మధ్య ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు పర్వతగిరి లయన్స్‌క్లబ్ శాఖ చైర్మన్ చిదురాల వేణుగోపాల్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు, మేనేజ్మెంట్ స్కిల్స్ చాలా ముఖ్యమని, అవి పెరగడానికి పాఠశాలలో స్వయం పరిపాలన కార్యక్రమాలు చేయడం విద్యార్థులకు ఎంతో మేలు కలిగిస్తుందని, చదువు అంటే ఒక పుస్తకాలు పట్టుకొని చదవడమే కాదు. ఎక్స్‌ట్రా ఆక్టివిటీస్, ఎక్స్‌ట్రా ఆర్డినరీ నైపుణ్యాలు పెంచుకోవడమే నిజమైన విద్య అని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. దాదాపు 40మంది విద్యార్థిని విద్యార్థులు ఒక రోజు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి వాళ్ల తోటి చిన్నారులకు పాఠ్యాంశాలను బోధించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్లు సుధాకర్, శ్రీనివాస్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మెమొంటోలు ప్రధానం చేశారు.

# తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పరిపాలననే శ్రీరామ రక్ష

- మూడవసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తా
- తుంగతుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి గాధరి కిషోర్
- వ్యవసాయ రంగాన్ని పండుగలా మార్చిన ఘనత కేసీఆర్‌దే
- రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి



**మోత్కూరు, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పరిపాలించడమే శ్రీరామ రక్షా అని అలాంటి నాయకుడి చేతిలో తెలంగాణ రాష్ట్రం ఉంటేనే నియోజకవర్గాన్ని కూడా మరింత అభివృద్ధి చేసుకోవచ్చునని తుంగతుర్తి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాధరి కిషోర్‌కుమార్ అన్నారు. శనివారం మోత్కూరు మండలం అనాజిపురం, బుజిలాపురం, కొండగడప, పాటిమట్ల, పొడిచేడు గ్రామాలలో తుంగతుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి గాధరి కిషోర్‌కుమార్ విస్తృతంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ .. రెండుసార్లు అవకాశం ఇస్తేనే రాష్ట్రాన్ని కేసీఆర్ నియోజకవర్గాన్ని నేను అభివృద్ధి చేశానని, మూడవ సారి అవకాశం ఇస్తే కేసీఆర్ నాయకత్వంలో మరింతగా అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. రైతు బంధును రూ.16వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారని, మహిళలకు నెలకు రూ.3వేల చొప్పున అందించనున్నామని, గ్యాస్ సిలిండర్ ధరను కేంద్ర ప్రభుత్వం తగ్గించకుండా సబ్సీడితో రూ.400లకే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో తుంగతుర్తి మండలాన్ని దళిత రాష్ట్ర పైలట్ ప్రాజెక్టుగా స్వీకరించి దళితులందరికి రైతు బంధు అందించామని, అలాగనే నియోజకవర్గంలోని దళితులందరికి దళిత బంధు ఇప్పిస్తానని, దశల వారీగా గృహలక్ష్మి, బీసీ బంధు వంటి సంక్షేమ పథకాలన్నింటిని కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ భువనగిరి జిల్లా అధ్యక్షుడు మరియు రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణ మాట్లాడుతూ .. వ్యవసాయ రంగాన్ని పండుగలా మార్చిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందని, రైతులకు ఉచిత కరెంటు ఇచ్చి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పెట్టిన కేసిఆర్‌కు మూడవ సారి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. పొడిచేడు, కొండగడప, బుజిలాపురం, పాటిమట్ల గ్రామాలలో మహిళలు కోలాటాలతో డప్పు నృత్యాలతో బీఆర్ఎసన ఎమ్మెల్యే అభ్యర్థి గాధరి కిషోర్‌కుమార్‌కు ఘనస్వాగం పలికారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎంపీపపీ రచ్చ కల్పనా లక్ష్మి, నరసింహారెడ్డి, జడ్పీటీసీ గొరిపెల్లి శారద సంతోష్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రమ్మ, నియోజకవర్గ ఇంచార్జ్ ధర్మేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకూబ్‌రెడ్డి, చిప్పలపల్లి మహేందర్‌నాథ్, మున్సిపల్ అధ్యక్షుడు కళ్యాణ్‌చక్రవర్తి, అనాజిపురం, పాటిమట్ల, పొడిచేడు సర్పంచ్‌లుపేలపూడి మధు, యాదమ్మ, లక్ష్మయ్య, మాజీ జడ్పీటీసీ విజయలక్ష్మి, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్, పైళ్ళ దయాకర్‌రెడ్డి, పద్మారెడ్డి, మద్రి అనిల్ తదితరులు పాల్గొన్నారు.





# అసెంబ్లీ ఎన్నికల్లో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

### కేంద్ర ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సీఎన్ మహేశ్వరం



**భువనగిరి ప్రభాతవార్త :** పారదర్శకంగా నిర్వహించబడే ఎన్నికలలో మైకో అబ్జర్వర్ల పాత్ర కీలకమని కేంద్ర ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సి.ఎన్.మహేశ్వరన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేటు కార్యాలయంలోని సమావేశ మందిరంలో మైక్రో అబ్జర్వర్లకు జరిగిన శిక్షణా కార్యక్రమానికి ఆయన హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మైక్రో అబ్జర్వర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. స్వేచ్ఛగా, పారదర్శకంగా జరిగే ఎన్నికలలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర ఎంతో కీలకమని, పోలింగ్ కేంద్రాలలో ప్రతి అంశాన్ని పరిశీలించాలని, పోలింగ్ ప్రారంభం నుండి ముగింపు వరకు అన్ని సంగటనలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని, ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైక్రో అబ్జర్వర్లు పనిచేయాలని సూచించారు. జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే మాట్లాడుతూ.. భువనగిరి, ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల నిర్వహణ కోసం బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ శాఖలకు చెందిన 197 మందిని మైక్రో అబ్జర్వర్లుగా నియమించడం జరిగిందని, శిక్షణ తరువాత మైక్రో అబ్జర్వర్ల ర్యాండమైజేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ ప్రక్రియ సాఫీగా జరిగేలా చూడాలని, తమ నివేదికలను సకాలంఒల జనరల్ అబ్జర్వర్‌కు సమర్పించాలని తెలిపారు. మైక్రో అబ్జర్వర్లు జనరల్ అబ్జర్వర్‌కు కళ్ళు, చెవుల వంటి వారని, పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు మైక్రో అబ్జర్వర్ల పాత్ర ప్రతి దశలో నిర్ణయాత్మకంగా ఉంటుందని, మాక్ పోలింగ్ పరిశీలించాలని, పోలింగ్‌కు 90 నిమిషాల ముందు మాకన పోలింగ్ సకాలంఒల జరిగేలా చూడాలని, అభ్యర్థికి ఒక పోలింగ్ ఎజెంటును మాత్రమే అనుమతించాలని, ఓటర్లు వరుస క్రమంలో వెళ్లి ఓటు వేసేలా చూడాలని, పోలింగ్ కేంద్రంలో వంద మీటర్లలోపు ఎలాంటి ప్రచార కార్యక్రమాలు జరగకుండా చూడాలని, దివ్యాంగ ఓటర్లు నిబంధనల ప్రకారం ఓటు వేసేలా చూడాలని, టెండరు ఓటింగ్ పట్ల నిబంధనలు పాటించేలా చూడాలని, ఉదయం పోలింగ్ ప్రారంభం అయినప్పటి నుండి సాయంత్రం పోలింగ్ అయిపోయి సీల్ అయ్యేంతవరకు జరిగే పనులకు చెక్ లిస్ట్ రూపంలో జనరల్ అబ్జర్వర్‌కు అందించాలని తెలిపారు. జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ నిర్వహనలో మైక్రో అబ్జర్వర్ల విధులు, బాధ్యతలపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఆలేరు రిటర్నింగ్ అధికారి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా లీడ్ మేనేజరు రామకృష్ణ, జిల్లా లెవెల్ మాస్టర్ ట్రైనర్ హరినాథ రెడ్డి, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



## నిబంధనలకు లోబడి అభ్యర్థులు ప్రచారం, ఖర్చు చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 18 ప్రభాతవార్త




ఎన్నికల సంఘం నిర్ధేశించిన విధంగా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ప్రచారం, ఖర్చు చేసుకోవాలని ఎన్నికలవ్యయ పరిశీలకులు ప్రమోద్‌కుమార్ ఐఆర్ఎస్ అన్నారు. హుజూర్‌నగర్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోటీ చేస్తున్న అభ్యర్థులు శనివారం వరకు నిర్వహించిన ఎన్నికల ప్రచారాల ఖర్చు, వివరాలను పరిశీలించారు. అభ్యర్థులు తమ ఖర్చులను ఒక సంబంధిత రిజిస్టర్‌లో విధిగా నమోదు చేయాలని సూచించారు. అలాగే అభ్యర్థులపై ఏమైనా క్రిమినల్ కేసులు ఉంటే పత్రికల్లో, టివిల్లో మూడుసార్లు వాటిని గురించిన వివరాలు తప్పనిసరిగా ప్రచురణ చేసి ప్రజలకు తెలియజేయా లన్నారు. వాటికి సంబంధించిన పత్రిక, వీడియో క్లిప్పింగ్‌లు రిటర్నింగ్ అధికారికి అందజేయాలన్నారు. అనంతరం పోటీ అభ్యర్థుల కార్యాలయాల పరిశీ లనకు వెళ్లి సిపిఎం, కాం గ్రెస్ పార్టీ కార్యాలయాలను తనిఖీ చేశారు. రిటర్నింగ్ అధికారి జగదీశ్వర్‌రెడ్డి, సహాయక వ్యయ పరిశీలకులు బి.కృష్ణ, పార్టీ అభ్యర్థుల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## కౌంటింగ్ కేంద్రాల భద్రత పరిశీలించిన ఎస్పీ



**సూర్యాపేటక్రైం, నవంబర్ 18, ప్రభాతవార్త:** జిల్లా వ్యవసాయ మార్కెట్ గోదాంలలో ఏర్పాటు చేసిన ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ల, కౌంటింగ్ కేంద్రాల భద్రతను ఎస్పీ రాహుల్‌హెగ్డే శనివారం రిటర్నింగ్ అధికారులు, పోలీస్ నోడల్ అధికారులతో కలిపి పరిశీలించారు. నిబంధనల ప్రకారం బారికేడ్‌లు ఏర్పాటు చేస్తున్నామని, అదికారుల పర్యవేక్షణలో పూర్తి రక్షణ బందోబస్తు ఉంటుందని తెలిపారు. నిబంధనల మేరకు కేంద్ర బలగాల ఆర్మ్‌డ్ టీమ్‌లను విధుల్లో ఉంచాం అని ఎస్పీ తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, సిబ్బంది సమన్వయంతో పటిష్టమైన రక్షణ చర్యలు తీసుకున్నాం అని ఎస్పీ తెలిపారు. ఎస్పీ వెంట అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, సూర్యాపేట అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వీరబ్రంహచారి, డీఎస్పీలు నాగభూషణం, రవి, తాసిల్దార్ శ్యామ్ సుందర్‌రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజేస్, ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ మహేస్, స్థానిక సీఐలు ఉన్నారు.

## ఈవిఎంల ర్యాండమైజేషన్‌పై అవగాహన




**దేవరకొండ,18నవంబర్,ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో ఈవిఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ 2023కు సంబందించి పూర్తి అవగాహన కల్పించామని ఎన్నికల పరిశీలకులు ఆర్.కర్ణన్ అన్నారు. శనివారం పట్టణంలో ఆర్డీవో కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు ,ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీరాములు ,ఎన్నికల సిబ్బంది సమక్షంలో ఆన్‌లైన్ విధానం ద్వారా ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు.నియోజకవర్గానికి కేటాయించిన ఈవిఎంలు , వివి ప్యాట్లు , ఇతర సామగ్రిని పోలీస్ భద్రతల నడుమ వివిద గ్రామాలకు తరలించినట్లు ఈ సందర్భంగా తెలిపారు.